బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం-30, సెప్టెంబర్-2026

balagamtv100@gmail.com

పేజీలు-8

ముగిసిన సీఎం రేవంత్ ఢిల్లీ టూర్..



వివరాలు 2లో..

పాతాళానికి నీళ్లు..సిటీకి కన్నీళ్లు



వివరాలు 2లో..

ఉగ్రవాదంపై భారత్ రెడ్‌లైన్ గీసుకుంది..

- అమెరికాకు జైశంకర్ ఇన్‌డైరెక్ట్ వార్నింగ్..!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: భారత్–అమెరికా సంబంధాలపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పరోక్ష వ్యాఖ్యలు చేశా రు. ఉగ్రవాదంపై భారత్ ఆందోళ నలను భాగస్వామ్య దేశాలు గుర్తించకపోతే, అది ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్పష్టంచేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ ఒక 'రెడ్ లైన్' గీసుకుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండ బోదని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాకిస్థాన్ పట్ల అమెరికా సానూకూల ధోరణి కనబరుస్తున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకు న్నాయి. ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ఉన్నతస్థాయి సమావే శాల అనంతరం న్యూయార్క్‌లో 'ఏషియా సొసై టీ' నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ ప్రసంగించారు. దశాబ్దాలుగా పొరుగు దేశం ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చుకుని భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోందంటూ పాకిస్థాన్ పేరును ప్రస్తావించకుండానే జైశంకర్ దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన ఉగ్రవాద సమస్యపై మా భాగస్వామ్య దేశాల నుంచి సరైన అవగాహన, సానుభూతి లభించకపోతే అది కచ్చితంగా ఇబ్బందులకు దారితీస్తుందని అన్నారు. మా ప్రాథమిక ఆందోళనలను విస్మరిస్తే సంబంధాలపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. భారత్–అమెరికా సంబంధాలను ప్రభావితం చేసే అంశాల్లో వాణిజ్య, టారిఫ్ వివాదాలతో పాటు ఉగ్రవాదం కూడా ప్రధానమైనదని జైశంకర్ చెప్పారు.

తెలంగాణ సిరుల మాగాణిని నిర్వీర్యం చేయొద్దు..

- కార్మికుల బోనస్‌పై కొర్రీలు వద్దు..!



హైదరాబాద్, సెప్టెంబర్ 28 : తెలంగాణ సిరుల మాగాణి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయొద్దని, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుండటం, సింగరేణి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని కాలరాస్తుండటం తీవ్ర అక్షేపణీయమని కేటీఆర్ పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని కార్మికులు గమనిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన దసరా బోనస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేటీఆర్ అన్నారు. కార్మికులు తమ రక్తాన్ని, చెమటను ధారపోసి సంస్థకు వేల కోట్ల రూపాయల లాభాలు తీసుకొస్తే, ఆ లాభాల్లో వారికి న్యాయంగా మిగతా 3లో..

నోరు జారితే ఆడోళ్లతో కొట్టిస్తా..



- మీ కుప్పిగంతులు నా దగ్గర కాదు
- కాంగ్రెస్ నేతలకు సురేఖ వార్నింగ్

శ్లోలో 2లో..

'మహాలక్ష్మి'కి మంగళం..



- హైదరాబాద్ రూట్లో ఎక్స్‌ప్రెస్ బస్సుల కుదింపు 2లో..

రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు



- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వెల్లడి

వివరాలు 2లో..

సింగరేణి ప్రైవేటీకరణ చర్యలు ఆపాలి

- సంస్థ వాస్తవ లాభాల్లో కార్మికులకు 36 శాతానికి పైగా వాటా చెల్లించాలి: కేటీఆర్
- హామీ మేరకు పెర్క్స్‌పై ఆదాయపు పన్నును కార్మికులకు తిరిగి ఇవ్వాలి
- రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి
- వాటాల ఉపసంహరణ విరమించుకోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : సింగరేణి సంస్థను బలోపేతం చేయాలని, కార్మికుల హకులు, సంక్షేమాన్ని కాపాడాలని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ మంగళవారం బహిరంగ లేఖ రాశారు. సింగరేణి కార్మికులకు ఈ ఏడాది చెల్లించబోయే బోనస్‌ను వాస్తవ నికర లాభాల ఆధారంగా నిర్ణయించాలని, కార్మికుల లాభాల వాటాను 36 శాతానికి పైగా పెంచాలని కోరారు. సింగరేణిలో వాటాల ఉపసంహరణ, ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు మిగతా 3లో..

ఎన్నికల గుర్తుపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు



తెలంగాణ మజ్దూర్ యూనియన్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుత దశలో ఎలక్షన్ గుర్తు కేటాయింపు అంశంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు మంగళవారం పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.తమ సంఘానికి గతంలో ఉన్న విల్లు-బాణం గుర్తు కాకుండా నిచ్చెన గుర్తు కేటాయించడం చెల్లదంటూ థామస్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ శ్రీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలువిన్న ధర్మాసనం..ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

ఆ 22 మంది విడుదలపై తిరిగి విచారణ..

- సోహ్రాబుద్దీన్ కేసుపై సుప్రీంకోర్టు నిర్ణయం
- అమిత్ షా కేసు విచారణకు నిరాకరణ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 : గ్యాంగ్‌స్టర్ సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో 21 మంది పోలీసులు సహా 22 మందిని నిర్దోషులుగా విడిచిపెట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.ఇదే కేసుకు సంబం ధించి అప్పటి గుజరాత్ హోం మంత్రి అమిత్ షాను నిర్దోషిగా విడిచిపెట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను విచారించడానికి తిరస్కరించింది.ఈ కేసులో 92 మంది సాక్షులు ప్రతికూలంగా మారడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని కోర్టు వ్యాఖ్యానించింది. 22 మందిని విడిచిపెడుతూ బాంబే హైకోర్టు నిరుడు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మృతుడు సోదరుడు రుబాబుద్దీన్ షేక్ సుప్రీంను ఆశ్రయించారు.

కొడంగల్ బిడ్డనంటూ.. ప్రజల ఇళ్లు కూలుస్తావా?



బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : "పేదల బతుకులను రోడ్డున పడేయడమే మీ ప్రజా పాలనా..? అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారా? కొడంగల్ బిడ్డనంటూనే అక్కడి ప్రజల ఇళ్లు కూల్చుతావా" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ప్రశ్నించారు. "కొడంగల్ మిగతా 3లో..

ఆర్మీ ఆయుధాల చోరీ వెనుక మరో ఇద్దరు!

- ప్రధాన నిందితుడు తో ఆర్థిక లావాదేవీలు
- వారిని ప్రశ్నిస్తున్న పోలీసులు..
- అరెస్టు చేసే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : ఆర్మీ ఆయుధాల దొంగతనం కేసులో మరో మలుపు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఆర్మీ మాజీ హవల్దార్ మల్లేషకు.. బెటాలియన్‌లోని ఇద్దరు ఇన్‌చార్జి స్థాయి అధికారులు సహకరించినట్లుగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. మల్లేషను పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్న విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా దొంగతనం ఎలా జరిగిందన్న దానిపై 'సీన్ రీ కన్‌స్ట్రక్షన్' జరిపి, మిగతా 3లో..

రికార్డు స్థాయిలో పడిపోతున్న బంగారం ధరలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : భారత్‌లో గత రెండు రోజులుగా బంగారం ధరల పతనం కొనసాగుతోంది. రెండు రోజుల్లో మేలిమి బంగారం ధర రూ.3,880 మేర పడిపోయింది. పశ్చిమాసియా అనిశ్చితులకు తోడు డాలర్ బలపడటం, యూఎస్ బాండ్స్‌పై రాబడులు పెరగడంతో బంగారానికి డిమాండ్ తగ్గుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి (సెప్టెంబర్ 30)

సీఈసీ జ్ఞానేశ్ వైదొలగాల్సిందే!

- ఒత్తిడిని పెంచుతున్న ప్రతిపక్షాలు
- నేడు ఇండియా కూటమి భేటీ
- 2న ముంబైలో సీజేపీ నిరసనలు



ముంబై: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) అక్టోబర్ 2న ముంబైలో నిరసన చేపట్టనుంది. ముంబైలోని శివాజీ పార్క్ గేట్ నంబర్ 6 వద్ద సాయంత్రం ఆందోళన నిర్వహించనున్నట్టు మంగళవారం ప్రకటించింది. 'ముంబై చలో.. గద్దార్ జ్ఞాను మస్ట్ గో' అంటూ సీజేపీ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ డిమాండ్‌పై వెనక్కి తగ్గబోమని సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రాంకా తెలిపారు. ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్ల పేర్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై జ్ఞానేశ్ కుమార్ మీడియా, ప్రజల ముందు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

‘మా అమ్మను మస్కట్ నుంచి రప్పించండి..



- కొడంగల్ యువకుడికి కేటీఆర్ భరోసా

హైదరాబాద్, సెప్టెంబర్ 28 :

మస్కట్‌లో చిక్కుకున్న తన తల్లిని ఇండియాకు రప్పించాలని కొడంగల్‌కు చెందిన యువకుడు రేవంత్ సర్కార్‌ను ఎంత వేడుకున్నా కనికరించలేదు. దీంతో ఆ యువకుడు సీఎం రేవంత్ రెడ్డిని తిడుతూ.. తమ సమస్య పరిష్కరించాలని ప్రతిపక్ష నాయకుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసి మొరపెట్టుకున్నాడు. కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం గోకపసాల్‌వాడ్ గ్రామానికి చెందిన తుప్పుడు రాజు అనే యువకుడు మా అమ్మను మస్కట్ నుంచి ఇండియాకు రప్పించాలని కేటీఆర్‌ని కోరాడు.తన తల్లి 6 నెలలుగా మస్కట్‌లో చిక్కుకుపోయిందని స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని, కేటీఆర్‌ని కలిసి విన్నవించుకున్నాడు. మీ విషయం మాట్లా డాం.. అమ్మ లక్ష్మి ఇండియాకు వచ్చేందుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తాం.. లాయర్ ఏర్పాటుతోపాటు ఇంకేమైనా సాయం కావాలంటే చేస్తామని రాజుకు కేటీఆర్ హామీనిచ్చారు.

న్యాయస్థానాలు ఎప్పుడూ కూడా లేఖలు రాయవు

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్, సెప్టెంబర్ 28 :కొన్ని సోషల్ మీడియా ఛానల్స్, డిజిటల్ మీడియా ఛానల్స్‌లో కేటీఆర్‌తో సహా నలుగురి పాస్‌పోర్టుల తాత్కాలిక జప్తునకు ఆదేశమని ఈనాడు హైదరాబాద్ డేట్‌లైన్‌తో ఒక న్యూస్ వచ్చిందని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. ఈ పాస్‌పోర్ట్ జప్తు చేయాలని అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి లేఖ రాసిందని గౌరవ జర్నలిస్ట్ ఈనాడు దినపత్రికలో రాశారు. నా రిక్వెస్ట్ ఏందంటే న్యాయస్థానాలు ఎప్పుడూ కూడా లేఖలు రాయవు. కేవలం ఆర్డర్లు ఇస్తయని స్పష్టం చేశారు.అదే విధంగా ఫార్ములా ఈ అక్రమ కేసు ఏదైతే ఉందో.. ఈ కేసు మొత్తాన్ని మా బీఆర్ఎస్ సీనియర్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ మానిటర్ చేస్తు న్నారు. నేను వారితో కూడా మాట్లాడాను. ఆయన క్లియర్‌గా చెప్పారు. దీనికి సంబంధించి ఏసీబీ వాళ్లు ఒక మెమో ఫైల్ చేసినట్టుగా వాళ్లు చెప్తున్నరు. ఇంతవరకు జక్కుల లక్ష్మణ్‌కు కానీ, ఏ 1 అని పేర్కొంటున్న కేటీఆర్‌కు ఎలాంటి నోటీసు రాలేదు. ఈ నోటీసు రాకుండానే ఏసీబీ న్యాయస్థానం హైదరాబాద్ పాస్‌పోర్ట్ ప్రాంతీయ కార్యాలయ అధికారికి లేఖ రాసినట్టుగా రాస్తున్నారు.. ఎప్పుడూ కూడా న్యాయస్థానాలు లేఖ రాయవు.. న్యాయస్థానాలు కేవలం ఆర్డర్లు మాత్రమే ఇస్తాయన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 29 :

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు మాతృభూమితో అనుబంధాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్మనీ పర్యటనలో భాగంగా ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు.

ముగిసిన సీఎం రేవంత్ ఢిల్లీ టూర్..



- సీడబ్ల్యూసీ మీటింగ్‌కు హాజరు
- జల్‌శక్తి శాఖ మంత్రితో భేటీ
- జల వివాదాలపై వినతి

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగిసింది. పార్టీ సమావేశానికి హాజరవ్వడంతోపాటు కేంద్ర మంత్రిని కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన, అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో జరిగిన కాంగ్రెస్ వరింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాల సవరణ తదితర అంశాలే ప్రధాన ఎజెండాగా ఉన్న ఈ సమావేశం సాదాసీదాగా జరిగినట్టు తెలిసింది.సమావేశంలో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న కృష్ణా, గోదావరి జలాల పంపకాలు, పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించినట్టు సమాచారం.

భట్టి చాంబర్ వద్ద స్వీపర్ల ఆందోళన

- 20 నెలలుగా పైసా జీతం లేక రోడ్డునపడ్డ 4,500 మంది స్వీపర్లు
- 46 కోట్ల బకాయిల కోసం డిమాండ్
- మూడంచెల భద్రతను దాటి నిరసన
- 2 రోజుల్లో వరుసగా రెండో ఘటన



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : అత్యంత కట్టుదిట్టమైన మూడంచెల భద్రత ఉండే సచివాలయం లోపలికి నిరసనకారులు వరుసగా రెండో రోజు చొచ్చుకొనిపోయి, నేరుగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార చాంబర్ ఎదుటే బైఠాయించి ధర్నాకు దిగడం సచివాలయ వర్గాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. 20 నెలలుగా వేతనం అందక ఆకలితో అలమటిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ బకాయిలను విడుదల చేయాలని సుమారు 4,500 మంది పార్ట్‌టైమ్ స్వీపర్లు, పారిశుధ్య కార్మికుల తరఫున ప్రతినిధులు మంగళవారం మధ్యాహ్నం సచివాలయంలోని రెండో అంతస్తులో ఉన్న డి ప్యూటీ సీఎం కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాలు, సంస్థల్లో ఎన్నో ఏండ్లుగా పార్ట్‌టై మ్ స్వీపర్లు, సావెంజర్లుగా పనిచేస్తున్నతమకు ప్రభుత్వం నెలకు ఇచ్చేది రూ.5,200 మాత్రమేనని, 20 నెలలుగా చెల్లించడం లేదని ఆందోళనకు దిగారు. ఒకో కార్మికుడికి నెలకు రూ.5,200 చొప్పున 20 నెలలకుగాను ఒకొకరికి రూ.1,04,000 చొప్పున ప్రభుత్వం బకాయిపడిందని స్వీపర్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 4,500 మందికి కలిపి రూ.46-రూ.47 కోట్ల వరకు విడుదల కావాల్సి ఉన్నదని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజాభవన్‌కు వెళ్లి ఎన్నోసార్లు అర్జీలు సమర్పించామని, మంత్రుల కాళ్లావేళ్లా పడినా ఫలితం లేదని వాపోయారు. సీఎం, డిప్యూటీ సీఎంను కలుద్దా మంటే అపాయింట్‌మెంట్ కూడా దకడం లేదని, గత్యంతరం లేకే డిప్యూటీ సీఎం చాంబర్ వద్దకు వచ్చి నిరసన చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. రెండో అంతస్తులో భట్టి చాంబర్ వద్ద కార్మికులు బైఠాయించడంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వారిని బలవంతంగా అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. సచివాలయంలో వరుస పరిణామాలు పరిపాలన, భద్రతాపరమైన ప్రశ్నలను తె రపైకి తెస్తున్నాయి. మూడంచెల భద్రతా వలయం, మెటల్ డిటెక్టర్లు, వందలాది మంది ప్రత్యేక భద్రతా సిబ్బంది పహారా కాసే సెక్రటేరియట్‌లోకి బయటి వ్యక్తులు గంపగుత్తగా ప్రవేశించి రెండోసారి ధర్నా లు చేయడం అధికార వర్గాలను విస్మయానికి గురిచేస్తున్నది. అంతకుముందు రోజే సోమవారం పెండింగ్ బిల్లుల కోసం రిటైర్డ్ ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లు ఇదే చాంబర్ వద్ద ఆందోళన చేశారు. సాధారణ రోజుల్లో ప్రజలు వినతిపత్రా లు ఇచ్చేందుకు సచివాలయం గేట్ల వద్దకు వస్తే అకడి పోలీసులు వ్యవహరించే తీరు పై ఎప్పటినుంచో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉన్నది. సామాన్యులు వస్తే విజిటర్స్ పాస్ అడిగే సచివాలయ పోలీసు కానిస్టేబుళ్లు తమ వ్యక్తిగత సెల్‌ఫోన్లలో ఫొ టోలు తీస్తూ, రకరకాల ప్రశ్నలు వేసి, ము ప్పుతిప్పలు పెడుతారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజా ఘటన వెనుక పోలీసు యంత్రాంగం నిఘా వైఫల్యం దాగి ఉన్నదా? లేక ఉద్దేశపూర్వకంగా రచ్చ జరిగేలా ఎవరైనా చేశారా సందేహా లు వ్యక్తమవుతున్నాయి. 20 నెలలుగా 4వేల మంది స్వీపర్లకు జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ‘ఒకటో తారీఖునే ఉద్యోగులందరికీ జీతాలు ఇస్తున్నామని చెప్పుకొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి గారూ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార గారూ.. ఇదేనా మీరు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమంటే?’ అని ఎద్దేవా చేశారు. అతి తక్కు వ వేతనాలతో కష్టపడి పనిచేసే పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం ఇంతటి నిర్లక్ష్యం ప్రదర్శించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ‘ఎక్స్’లో డిమాండ్ చేశారు.

బాబు లేఖపై మౌనం తమ్మిడిహట్టి రాగం..

- తెలంగాణపై విషం చిమ్ముతున్నా నోరెత్తని సీఎం
- కేంద్రమంత్రిని కలిసినా లేఖ ఊసెత్తని రేవంత్‌రెడ్డి
- తమ్మిడిహట్టి అనుమతుల కోసం మాత్రం వినతి



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాస్తున్నా, రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పటికీ నోరెత్తలేదు. కేంద్ర మంత్రిని కలిసినా కనీసం ఆ ఫిర్యాదులను ప్రస్తావించలేదు. ఏపీ సర్కార్ తీరును ఖండించలేదు. కానీ, ఆచరణ సాధ్యంకాదని నిపుణులు మొత్తుకుంటున్నా, తమ్మిడిహట్టికి అనుమతులు ఇప్పించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కోరడం చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు సంబంధించి దాదాపు 15 ప్రాజెక్టులన్నీ అక్రమమంటూ తాజాగా కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 11 పేజీల లేఖ రాసింది. అనుమతులిచ్చేవరకూ పనులను నిలిపేసేలా చర్యలు చేపట్టాలని బోర్డును డిమాండ్ చేసిందిబోర్డు మీటింగ్ ఎజెండాకు ఆయా అంశాలపై చర్చకు ప్రతిపాదించింది. గతంలోనూ కేంద్ర జల్‌శక్తి శాఖకు సైతం నేరుగా తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ఫిర్యాదులు చేసింది. ఇదిలా ఉంటే తెలంగాణ సర్కార్ ఇప్పటికీ మీటింగ్ ఎజెండాను బోర్డుకు పంపలేదు. ఇదిలా ఉంటే, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం సాయంత్రం స్వయంగా కలిశారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అంతేతప్ప ఏపీ ఫిర్యాదులను ఖండించ లేదు. ఏపీ అక్రమంగా చేపడుతున్న ప్రాజెక్టులపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేసిందీ లేదు. మరోవైపు కాళేశ్వరం పంపింగ్ వ్యవస్థ సిద్ధంగా ఉన్నప్పటికీ, మరోవైపు వరద పోతున్నా, నీటిని ఎత్తిపోసుకునే అవకాశమున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టును పడావుపెట్టి చోద్యం చూస్తున్నది. తమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తమ్మిడిహట్టి బరాజ్‌ను 152 మీటర్లతో నిర్మించేందుకు మహారాష్ట్ర అంగీకరించేలా చూడాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామసాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అందుకు సంబంధించి నూతన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతున్నదని తెలిపారు. నమ్మకసాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వాలని కోరారు. నీటిమళ్లింపుల లెక్కల కోసం కేఆర్ఎంబీ ఆధ్వర్యంలో టెలీమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జీ వివేక్‌వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆదిత్యానాథ్‌దాస్, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ పాల్గొన్నారు.

నోరు జారితే ఆడోళ్లతో కొట్టిస్తా..

మీ కుప్పిగంతులు నా దగ్గర కాదు

కాంగ్రెస్ నేతలకు సురేఖ వార్నింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : నోరు అదుపులో పెట్టుకోకపోతే ఆడోళ్లతో కొట్టిస్తానని మాజీ మంత్రి కొండా సురేఖ సొంత పార్టీ నేతలను హెచ్చరించారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడారు. తమకు సంబంధించిన వారిపై ఎవరైనా నోరుజారితే ‘ఎక్కడ దొరికితే అక్కడ చిత్తుచేస్తామని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. ‘ఇంకో రెండురోజులైతే ఊసిపోయేటోళ్లు ఒకలున్నరు. నిన్నగాక మొన్న ఎక్కినోళ్లు ఒకలున్నరు. వీళ్లు అసలైనోళ్లా? డూప్లికేటోళ్లా?’ ఆలోచించుకోవాలి.. అని చెప్పారు. ‘వాళ్లను కొట్టేందుకు మొగోళ్లు అవసరం లేదు. మా వెనుక నిలబడిన ఆడోళ్లే కొడ్తరు. తమ ముందు కుప్పిగంతులేస్తే ఊరుకోబోం, నోరుజారితే ఎక్కడ దొరికితే అక్కడ చిత్తుచిత్తుకొట్టి వదిలిపెడ్తం’ అని హెచ్చరించారు. వరంగల్ కలెక్టరేట్ వినియోగానికి సిద్ధంగా ఉన్నా కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు చేయకపోవడం వల్లే ప్రారంభోత్సవానికి ఆలస్యం అవుతున్నదని సురేఖ తెలిపారు. కేసీఆర్ హ యాంలోనే వరంగల్ కలెక్టరేట్ భవన నిర్మా ణం పూర్తయితే.. మూడేండ్లు కావస్తున్నా కాంగ్రెస్ సర్కార్ దానిని ప్రారంభించకపోవడానికి గల కారణాలను నిన్నటి దాకా మంత్రి గా వ్యవహరించిన సురేఖ ‘కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వల్లే’నని నిస్సహాయత వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. సదరు కాంట్రాక్టర్ సంబంధిత మంత్రికి నిర్దేశిత కమీషన్ ఇవ్వకపోవడం వల్ల బిల్లు చెల్లిం పు ఆగిపోయిందా? ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల వర్గపోరు వల్ల ఆగిపోయిందా? లేదా మరే ఇతర కారణం వల్ల ఆగిపోయిందా? వంటి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



‘మహాలక్ష్మి’కి మంగళం..

హైదరాబాద్ రూట్లో ఎక్స్‌ప్రెస్ బస్సుల కుదింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 :

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సేవల నుంచి రాష్ట్ర ప్రభుత్వం మెల్లగా తప్పుకొంటున్నది. మహిళల ఉచిత ప్రయాణంతో ఆర్టీసీకి నేరుగా వచ్చే ఆదాయం తగ్గుతున్నదని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా ఈ పథకానికి కోత పెడుతున్నది. బస్సులు సరిపోక సీట్ల కోసం మహిళలు కొట్టుకుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్టీసీ ప్రధాన రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సులు తగ్గిస్తున్నది. డిమాండ్ ఉండే ఉమ్మడి జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్ బస్సులను భారీగా తగ్గించింది. హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి ప్రతి పది నిమిషాలకు హైదరాబాద్ బస్సు సర్వీసు ఉండేది. ఇప్పుడు గంటన్నర వరకు వేచి చూస్తేగానీ ఎక్స్‌ప్రెస్ బస్సులు రావడంలేదు. ఎక్స్‌ప్రెస్ బస్సులు తగ్గించి డీలక్స్, సూపర్‌లగ్జరీ, ఏసీ బస్సులను తిప్పుతున్నారని మహిళా ప్రయాణికులు వాపోతున్నారు.తప్పని



పరిస్థితుల్లో టికెట్ తీసుకొని వెళ్తున్నామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్‌లో మహాలక్ష్మి పథకం వర్తించే ఎక్స్‌ప్రెస్ బస్సులను తగ్గించాలని ఆరు నెలల క్రితమే ఆర్టీసీ నిర్ణయించింది. ఈ రూట్లలో ప్రయాణికులు తప్పనిసరిగా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు వినియోగించేలా చేసింది. శుక్రవారం, శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రాలకు.. సోమవారం జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్‌కు ఎక్కువ మంది ప్రయాణిస్తారు. ఈ రోజుల్లో పూర్తిగా డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులే అందుబాటులో ఉండేలా ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తున్నది. విమర్శలు రాకుండా ఉండేందుకు గంట, గంటన్నరకు ఒకటి చొప్పున ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపిస్తున్నది. డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులే అందుబాటులో ఉంటుండటంతో ప్రధాన రూట్లలో టికెట్ల రూపంలో ఆదాయం పెరుగుతున్నది. ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలో హైదరాబాద్ రూట్‌లో నెలలోనే రోజుకు సగటను రూ.2 లక్షల ఆదాయం పెరిగింది. మహాలక్ష్మి పథకం సర్వీసులు తగ్గించడం వల్లే ఇది సాధ్యమైందని అధికారులే అంగీకరిస్తున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ సిరుల మాగాణిని నిర్వీర్యం చేయొద్దు..

దక్కాల్సిన వాటాను ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నికర లాభం రూ. 4,701 కోట్లు రాగా.. అందులో 33 శాతం అంటే రూ.1,551 కోట్లు. కానీ కార్మికులకు చెల్లించింది రూ.796 కోట్లు మాత్రమేనని.. అంటే కార్మికులకు రావాల్సిన మొత్తంలో భారీగా కోత పెట్టారని కేటీఆర్ వెల్లడించారు.అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినప్పటికీ, బోనస్ రూపంలో కార్మికులకు చెల్లించింది రూ.819 కోట్లు మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. బోనస్ శాతం ఒకటి ప్రకటించి, వాస్తవంగా మరో విధంగా చెల్లించడం ద్వారా కార్మికులను మోసం చేస్తున్నారనే ఆందోళన కార్మికుల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు.'2023 నుంచి 2025 సంవత్సరాల వరకు సింగరేణి లాభాల బోనస్‌కు సంబంధించిన కార్మికుల బకాయిలు మొత్తం రూ.2,342 కోట్లు ఉన్నాయని పేర్కొంటున్నాం. ఈ బకాయిలను వెంటనే కార్మికులకు చెల్లించాలి. కార్మికుల కష్టార్జితాన్ని వారికి దక్కకుండా చేయడం సరికాదు. అలాగే సింగరేణి కార్మికులకు సంబంధించిన పెర్క్స్ పై ఆదాయపు పన్ను సమస్య కూడా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. 2010-11, 2011-12 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పెర్క్స్‌పై ఆదాయపు పన్నును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదు. 2023 ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికుల పెర్క్స్ పై ఆదాయపు పన్నును కంపెనీ చెల్లించేలా చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లు గడిచినా ఆ హామీని అమలు చేయలేదు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కాబట్టి ఇప్పటికైనా పెర్క్స్ సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి.సింగరేణి సంస్థ విషయానికి వస్తే, 2023 వరకు 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, రూ.37 వేల కోట్ల టర్నోవర్ సాధించి, దేశంలోనే అగ్రగామి ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి నిలిచింది. అలాంటి సింగరేణి సంస్థకు ట్రాన్స్కో, జెన్‌కో నుంచి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జీతాల చెల్లింపుల కోసం కూడా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకునే పరిస్థితి వస్తే, సింగరేణి భవిష్యత్తు ఏంటి? అనే ప్రశ్న తలెత్తుతోంది. సింగరేణి కార్మికుల రక్షణకు అవసరమైన పరికరాలు, విడిభాగాలు, యంత్రాల కొనుగోళ్లు, వైద్య సేవలు, రోజువారీ కార్యకలాపాలకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడితే, దాని ప్రభావం నేరుగా కార్మికులపై పడుతుంది. కొత్త ప్రాజెక్టులు చేపట్టి సింగరేణిని మరింత అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదు. కాబట్టి సింగరేణికి రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.మారు పేర్ల బాధితుల సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. మరోవైపు యాజమాన్యం కార్మిక వ్యతిరేక సర్కులర్లు జారీ చేస్తున్నా ప్రభుత్వం వాటిని నిలుపుదల చేయడం లేదు. మారు పేర్ల బాధితులకు న్యాయం చేయాలి. వారికి ఒక అవకాశం కల్పించాలి. డిస్మిస్ అయిన కార్మికులకు కూడా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని అమలు చేయకపోగా వందలాది మంది కార్మికులను యాజమాన్యం డిస్మిస్ చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. డిస్మిస్ కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలి.సింగరేణి కార్మికులకు బోనస్‌ను గణనీయంగా పెంచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో సింగరేణి కార్మికులకు బోనస్ పెద్ద ఎత్తున చెల్లించిన విషయాన్ని గుర్తు చేస్తున్నా. అందుకే ఇప్పటికైనా కార్మికుల కష్టాన్ని, వారి శ్రమను గుర్తించి ఈ సంవత్సరం ప్రకటించబోయే బోనస్‌ను నికర లాభాల ఆధారంగా నిర్ణయించాలి. ప్రాజెక్టుల కోసం, సంస్థ విస్తరణ కోసం అంటూ నికర లాభాల్లో పెద్ద మొత్తాన్ని పక్కన పెట్టి, మిగిలిన మొత్తాన్ని మాత్రమే లాభంగా చూపించి బోనస్ చెల్లించే విధానాన్ని కార్మికులు అంగీకరించరు.సింగరేణిలో కారుణ్య నియామకాల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నెలకు సగటున రెండుసార్లు మెడికల్ బోర్డులను నిర్వహించి, అన్‌ఫిట్ అయిన కార్మికుల కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాం. కేసీఆర్ హయాంలో దాదాపు 16 వేల మందికి పైగా వారసత్వ ఉద్యోగాలు కల్పించిన విషయం అందరికీ తెలుసు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించడం లేదు. నిర్వహించిన సందర్భాల్లో కూడా వివిధ కారణాలు చూపుతూ కార్మికులను అన్‌ఫిట్ చేయడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల వేలాది కుటుంబాలు వారసత్వ ఉద్యోగాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రతి నెలా మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలి. అలాగే ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీని కూడా ప్రభుత్వం మర్చిపోవద్దు. కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలి.మరోవైపు సింగరేణి సంస్థలో ప్రభుత్వ వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే సమాచారం మా దృష్టికి వచ్చింది. సింగరేణి సంస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో వాటాలను విక్రయించాలనే ఆలోచన ఎందుకు? సింగరేణి కేవలం ఒక సంస్థ కాదు. అది తెలంగాణ ప్రజల ఆస్తి. వేలాది మంది కార్మికుల జీవనాధారం. తరతరాలుగా తెలంగాణ అభివృద్ధికి సింగరేణి కార్మికులు తమ శ్రమను అందిస్తున్నారు. అలాంటి సింగరేణిని బలహీనపరిచే ఏ చర్యనైనా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. సింగరేణి సంస్థ వాటాలను విక్రయించే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. సింగరేణిని మరింత బలోపేతం చేయాలి. కార్మికుల హక్కులను కాపాడాలి. వారికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి. కార్మికుల హక్కుల కోసం, సింగరేణి భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుంది అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

రికార్డు స్థాయిలో పడిపోతున్నబంగారం ధరలు

ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్ల 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,48,790గా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,36,390 వద్ద, 18 క్యారెట్ల పసిడి ధర రూ.1,11,590 వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.2,39,990గా ఉంది.

ఆర్మీ ఆయుధాల చోరీ వెనుక మరో ఇద్దరు!

ఇతర నిం ది తుల పాత్ర ను గుర్తించారు.ఆయుధాలు నిల్వ ఉంచే కేంద్రం (కోటె) ఇన్‌చార్జితో పాటు, మ్రరో ఇన్‌చార్జి మల్లఖకు సహకరించినట్లుగా ప్రాథమికంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు ఇన్‌చార్జిలకు మల్లఖకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయని, వాటిపై లోతుగా విచారించిన పోలీసులు.. ఆయుధాల చోరీకి, ఈ లావాదేవీలకు మధ్య సంబంధం ఉందని అనుమానిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితునికి సహకరించినట్లు పూర్తి ఆధారాలు లభ్యమైతే వారినీ అరెస్టు చేసే అవకాశం ఉంది.

కొడంగల్ బిడ్డనంటూ.. ప్రజల ఇళ్లు కూలుస్తావా?

నియోజకవర్గంలోని మద్దూరులో రాత్రికి రాత్రే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించే హక్కు నీకు ఎవరిచ్చారు?కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇంత కర్కశంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు?" అని మంగళవారం ఎక్స్ వేదికగా ఆయన నిలదీశారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను కూడా గౌరవించరా? ఒక్కసారిగా ఇండ్లు కూల్చితే, ఏళ్లతరబడి నివాసం ఉన్నవారు ఒక్కసారిగా ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బుల్డోజర్ రాజ్ అమలు చేయడం తగదన్నారు.

కొడంగల్ బిడ్డనంటూ.. ప్రజల ఇళ్లు కూలుస్తావా?

తమ శ్రమతో సంస్థకు రూ.వేల కోట్ల లాభాలు తీసుకొస్తున్నా వారికి న్యాయంగా దకాల్సిన లాభాల వాటా అందడం లేదని కేటీఆర్ విమర్శించారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నికర లాభం రూ.4,701 కోట్లు కాగా, అందులో 33 శాతం వాటా రూ.1,551 కోట్లు అయితే కార్మికులకు రూ.796 కోట్లే చెల్లించారని పేరొన్నారు. 2024- 25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినా రూ.819 కోట్ల వాటానే చెల్లించారని తెలిపారు. లాభాల లెకింపులో ప్రాజెక్టుల విస్తరణ తదితర కారణాలతో మొత్తాలను పకనపెట్టి, మిగిలిన మొత్తాన్ని ఆధారంగా చేసుకుని బోనస్ చెల్లించే విధానాన్ని కార్మికులు అంగీకరించబోరని స్పష్టంచేశారు. 2023 నుంచి 2025 వరకు సింగరేణి లాభాల బోనస్‌కు సంబంధించి కార్మికులకు రూ.2,342 కోట్ల బకాయిలు ఉన్నాయని కేటీఆర్ పేరొన్నారు. కార్మికుల కష్టార్జితానికి సంబంధించిన ఈ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంతో పోలిస్తే బోనస్ విషయంలో కార్మికులకు న్యాయం జరుగడం లేదని విమర్శించారు. సింగరేణి కార్మికుల పెర్స్‌పై ఆదాయపు పన్ను సమస్యను కూడా ప్రస్తావించారు. 2010-11, 2011-12 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పెర్స్ ఆదాయపు పన్నును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదని గుర్తుచేశారు. 2023 ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికుల పెర్స్‌పై ఆదాయపు పన్నును కంపెనీ భరించేలా చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేండ్లవుతున్నా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు పెర్స్‌పై ఆదాయపు పన్నును కార్మికులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నదని కేటీఆర్ తెలిపారు.

ఈ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదురొంటున్నదని వాపోయారు. జీతాల చెల్లింపుల కోసం కూడా బ్యాంకుల నుంచి అప్పులు తీసుకునే పరిస్థితి వస్తే సంస్థ భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కార్మికుల రక్షణ పరికరాలు, యంత్రాలు, విడిభాగాలు, వైద్య సేవలు, రోజువారీ కార్యకలాపాలకు నిధుల కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నదని తెలిపారు. సింగరేణికి బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 'మారు పేర్ల' సమస్య పరిషరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పటికీ సమస్య పరిషారం కాలేదని పేర్కొన్నారు. మారు పేర్ల బాధితులకు అవకాశం కల్పించాలని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం కార్మిక వ్యతిరేక సర్యులర్లు జారీ చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. డిస్మిస్ అయిన కార్మికులకు అవకాశం కల్పిస్తామని కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ అమలు కాకపోగా వందలాది మంది కార్మికులను యాజమాన్యం డిస్మిస్ చేస్తున్నదని మండిపడ్డారు. డిస్మిస్ కార్మికుల సమస్యను వెంటనే పరిషరించి వారికి మరో అవకాశం కల్పించాలని కోరారు.

హైకోర్టు వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు చెంపపెట్టు..

- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి కేసులో హైకోర్టు వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని తన నివాసంలో మీడియాతో ఆమె మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు చేసిన దాడి యావత్ దేశం చూసిందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. దాడి ఘటనపై విచారణ చేయాలని హైకోర్టు ఆదేశిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 14 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టించిందని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఏఏంజీ దవాఖాన సందర్శనకు వెళ్తే పోలీసులు దాడిచేసి చేయివిరగొట్టారని మండిపడ్డారు. 22-ఏ పై బీఆర్ఎస్ వాదన వినకుండా ప్రతి పక్షపార్టీ ఎమ్మెల్యేలను సభకు రాకుండా బహిష్కరించారని ధ్వజమెత్తారు. వినాయక నిమజ్జనంలో కేసీఆర్ పాటలు పెట్టి యువత డ్యాన్స్ చేస్తుంటే ఓర్వలేక డీజేలు బంద్ చేసి మైకులు గుంజుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎలాంటి తప్పు చేయలేదని కోర్టు తీర్పు ఇచ్చిందని.. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పాతాళానికి నీళ్లు..సిటీకి కన్నీళ్లు



- విచ్చల విడిగా బోర్లు వేయడంతో అడుగంటిన భూగర్భ జలాలు
- 5 మీటర్ల దిగువకు పడిపోయిన నీళ్లు
- గత ఆగస్టులో 6.36 మీటర్లు కింద ఉంటే
- ఈ ఏడాది 11.20 మీటర్లకు పతనం

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : గ్రేటర్ హైదరాబాద్‌లో భూగర్భ జలాలు గతేడాది ఆగస్టు నెలలో యావరేజిగా 6.36 మీటర్ల దిగువన ఉన్నాయి. ఈ ఏడాది దాదాపు 5 మీటర్ల దిగువకు పడిపోయి 11.20 మీటర్ల కిందికి చేరుకున్నాయి. గతంతో పోలిస్తే ఒక ఏడాదిలోని నేరుగా 5 మీటర్లు దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి అని భూగర్భ శాస్త్ర నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు హైదరాబాద్‌కు ఉత్తర ప్రాంతం, వాయువ్యం, తూర్పు ప్రాంతాలు, రంగారెడ్డి జిల్లా పరిసరాల్లో ఎక్కువగా దిగువకు చేరుకున్నాయి. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి పరిసరాల్లో భూగర్భ జలాలు ఆందోళనకరంగా పడిపోతున్నాయి.ఈ ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పెరుగుతుండంతో అంతే వేగంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. కుత్బుల్లాపూర్‌లో ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా 39.89 మీటర్ల కింద పాతాళానికి పడిపోయాయి. గతేడాది తిరుమలగిరి ప్రాంతంలో 14.15 మీటర్ల లోతులో ఉంటే ఈఏడాది అది రెట్టింపై 27.74 మీటర్లకు పడిపోయింది. ఇది ప్రతి ఏటా 13.73 నుంచి 17.68 మీటర్లుగా నమోదవుతున్నది. మారేడ్‌పల్లిలో భూగర్భ జలాలు 12.97 మీటర్ల దిగువకు చేరుకున్నాయి. శేరిలింగంపల్లి, మేడిపల్లి, మేడ్చల్, ఉప్పల్, కూకట్‌పల్లితో పాటు హఫీజ్‌పేటలో రికార్డు స్థాయిలో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. వర్షాభావ పరిస్థితులు ఈ సీజనంతా ఇలాగే కొనసాగితే పరిస్థితులు మరింత దిగజారే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటిదాకా నగరంలో కురవాల్సిన దానికంటే తక్కువ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ జిల్లాకు సెప్టెంబర్ చివరి నాటికి సాధారణ వర్షపాతం సెప్టెంబర్ 29 వరకు 613 మిల్లీమీటర్ల కురవాల్సి ఉండగా ఇప్పటిదాకా కేవలం 458 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. 25 శాతం తక్కువగా కురిసింది. రంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ కంటే కొంత మేర ఎక్కువగానే కురిసింది. అయినా కావల్సిన దాని కంటే తక్కువే నమోదైంది.ఇప్పటి దాకా 532 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా కేవలం 466 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. 12 లోటు శాతం నమోదైంది. మేడ్చల్ జిల్లాల్లో వర్షపాతం దారుణంగా పడిపోయింది. జిల్లాలో ఇప్పటిదాకా 588 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా ఇప్పటిదాకా అత్యంత తక్కువగా 407 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఏకంగా 31 శాతం లోటు వర్షం కురిసింది. వర్షాకాలం మరో నెల రోజులు మాత్రమే ఉండటంతో అక్టోబర్‌లో వర్షాలు విస్తృతంగా కురిస్తేనే నగరంలో కొంత మేర కష్టాలు తగ్గే అకాశం ఉంది. కానీ వర్షాభావ పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే డిసెంబర్ నుంచే వేసవి పరిస్థితులు నెలకొంటాయని అధికారులు చెబుతున్నారు. నగరంలో భూగర్భ జలాలు అత్యంత వేగంగా అడుగంటుతుండగా జలమండలి ద్వారా తాగునీటిని అందించే సింగూరు, మంజీరా జలాశయాల నీటి మట్టాలు వేగంగా పడిపోతుండటం ఆందోళన కలిగిస్తున్నది. కనీసం ఎగువ ప్రాంతాల్లోనైనా వర్షం కురిస్తే జలాశయాల్లోకి నీరు చేరి పరిస్థితులు కొంత మేర అదుపులో ఉండే ఛాన్సు ఉంటుంది.

కేసీఆర్‌పై అక్కసుతో తెలంగాణ బిడ్డలపై కక్ష సాధింపా?

- కాంగ్రెస్ సర్కార్‌పై విద్యాశాఖ మాజీ మంత్రి సబితారెడ్డి ఫైర్
- 'గురుకులంలో కామ పిశాచి' నమస్తే కథనానికి స్పందన
- రంగారెడ్డి జిల్లా చర్లపటేల్‌గూడ లోని గురుకులం సందర్శన



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : 'కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు భద్రత లేకుండాపోయింది. విద్యాశాఖమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి.. విద్యావ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై ఏనాడు స్పందించడం లేదు' అని విద్యాశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై ఉన్న అక్కసుతో గురుకుల వ్యవస్థను భ్రష్టుపట్టించిందని విమర్శించారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ సమీపంలోని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో 'గురుకు లంలో కామ పిశాచి' శీర్షికన నమస్తేతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆమె రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి మంగళవారం గురుకులాన్ని సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గురుకులాల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. యూనిఫారాలు, కాస్మోటిక్ చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో ఇవ్వకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.చర్లపటేల్‌గూడలోని జ్యోతిరావుపూలే బాలికల హాస్టల్‌లో సుమారు 2 వేల మంది విద్యార్థినులు ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది సైతం మహిళలే ఉండాల్సినప్పటికీ ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌ను పురుషుడిని నియమించారని, అతని వికృత చేష్టల వల్ల విద్యార్థినులు, ఉపాధ్యాయులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఈ విషయం ప్రిన్సిపల్‌కు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని, పలుమార్లు ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వటం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. నాలుగునెలల క్రితం ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థిని హాస్టల్ భవనం నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు యత్నించిందని, అందుకు సంబంధించిన కారణాలను ఇప్పటి వరకు బయటకు తీయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సంక్షేమ హాస్టళ్లలో ఎలుకలు విద్యార్థినులను కరుస్తున్నాయని ప్రభుత్వం పట్టించుకోవటం లేదని దుయ్యబట్టారు.

గురుకులాల్లో భద్రత కరువు



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : 'రేవంత్ పాలనలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టింది. గురుకులాల్లో విద్యార్థినులకు భద్రత లేకుం డా పో యింది. విద్యాశాఖమంత్రిగా ముఖ్యమంత్రే ఉన్నా.. విద్యావ్యవస్థపై జరుగుతున్న అక్రమాలపై ఏ నాడు స్పందించలేదు.మాజీ సీఎం కేసీఆర్‌పై ఉన్న అక్కసుతో తెలంగాణ బిడ్డలపై కక్షసాధిస్తున్నారు. విద్యార్థినులకు యూనిఫాంలు, కాస్మోటిక్ చార్జీలు సకాలంలో ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా రని.. సెగ్మెంట్ చెర్లపటేల్‌గూడ గురుకుల పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి మంగళవారం సందర్శించి ప్రభుత్వంపై మండిపడ్డారు.

37 మంది టీజీబీసీఎల్ ఉద్యోగులకు ప్రమోషన్స్



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)లో పనిచేస్తున్న పలువురికి ఉద్యోగోన్నతులకు డీపీసీ ఆమోదించిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, టీజీబీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సీ హరికిరణ్ తెలిపారు. అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 ఆఫీసర్స్‌గా 34 మందికి ఉద్యోగోన్నతులు కల్పించారు. అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా ఇద్దరికి, డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్‌కు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా ఒకరికి ప్రమోషన్ కల్పించారు.

ఫార్మసీకి డిమాండ్ 96శాతం సీట్ల భర్తీ.. శ్రీదేవసేన

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : ఈ ఏడాది కూడా ఫార్మసీ కోర్సులకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది బీఫార్మసీ, ఫార్మా డీ కోర్సుల్లో 95శాతం సీట్లు నిండాయి. ఈ మేరకు ఎప్‌సెట్ (బైపీసీ) తుది విడుత సీట్లను మంగళవారం కేటాయించినట్టు ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. కేవలం 399 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నట్టు పేర్కొన్నారు.

ఈఎస్‌ఏ పరీక్షల నుంచి బాహ్య మూల్యాంకనం



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : బాహ్య మూల్యాంకనం (ఎక్స్‌టర్నల్ వాల్యుయేషన్) విషయంపై విద్యాశాఖ స్పష్టతనిచ్చింది. అక్టోబర్‌లో జరుగనున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల నుంచే బాహ్య మూల్యాంకనం అమలు చేయాలని స్పష్టంచేసింది. పరీక్షలు పాఠశాల స్థాయిలోనే జరుగుతాయని పేర్కొన్నది. పరీక్ష పూర్తైన రోజే హెచ్‌ఎంలు జవాబుపత్రాలను ఎమ్మార్సీకి పంపాలని, ఎంఈవోలు వాల్యుయేటర్లను నియమించి మూల్యాంకనం పూర్తిచేయాలని సూచించింది.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు వీళ్లే.. !!



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : తెలంగాణలో త్వరలో జరగనున్న శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఖరారు అయ్యారు. వారి పేర్లను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. ఈ మేరకు అభ్యర్థుల తుది జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావడంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందా పార్టీ. రంగారెడ్డి-హైదరాబాద్-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి సామా రామ్మోహన్ రెడ్డి బరిలోకి దిగుతున్నారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ ఇద్దరు నాయకులకు క్షేత్రస్థాయిలో ఉన్న పట్టు, విద్యార్థి దశ నుంచి పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని వారి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల నేపథ్యాన్ని పరిశీలించి వారిని ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ పనితీరు, ప్రజల్లో ఉన్న విశ్వసనీయతకు ఒక రకంగా ఇది రేవంత్ సర్కార్‌కు పరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర పీసీసీ ముఖ్య నేతల అభిప్రాయాల ఆధారంగానే ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానంలో పట్టణ ఓటర్లు, ఐటీ నిపుణులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రభావం అధికంగా ఉంటుంది. ఇక్కడ యువతలో మంచి గుర్తింపు ఉన్న సామ రామ్మోహన్ రెడ్డిని నిలబెట్టడం ద్వారా సానుకూల ఫలితాలు సాధించవచ్చని కాంగ్రెస్ గట్టి నమ్మకంతో ఉంది. ఉద్యమాలకు కేరాఫ్ అయిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గంలో విద్యావంతుల ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. ఇక్కడ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అభ్యర్థిత్వం పార్టీ గెలుపుకు దోహదపడుతుందని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు. ఈ రెండు స్థానాల్లోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు సిద్ధమవుతుండటంతో పోటీ త్రిముఖంగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ, నిరుద్యోగ సమస్యలు, గ్రూప్స్ పరీక్షల నిర్వహణ, విద్యా రంగానికి కేటాయింపులు వంటి అంశాలు ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాన చర్చనీయాంశాలు కానున్నాయి.

రైతులకు కీలక అలెర్ట్..
ఆ గడ్డిమందు అమ్మకాలు నిషేధం, ప్రకటించిన కేంద్రం!

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రైతులు, గ్రామీణ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందు కొత్త రిజిస్ట్రేషన్‌పై నిషేధం విధించింది. ఇప్పటికే ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 22న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలిపింది. పారాక్వాట్ కేవలం కలుపు నివారణ మందు కాదని, మానవ ఆరోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగిస్తోందని చాలాకాలంగా ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి నిర్దిష్ట విరుగుడు లేకపోవడం, తీవ్ర విషతుల్యత ఉండటం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని వైద్యులు, ప్రజా సంఘాలు, రైతులు పలుమార్లు హెచ్చరించారు. నేల, నీరు కలుషితమవుతున్నాయని, భూసారంపై ప్రభావం పడుతోందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈ అంశం మరింత తీవ్రంగా చర్చనీయాంశమైంది. మార్చి 30న తెలంగాణ శాసనసభ పారాక్వాట్‌పై కేంద్రం సంపూర్ణ నిషేధం విధించాలని కోరుతూ తీర్మానం చేసింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 60 రోజులపాటు విక్రయం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగంపై తాత్కాలిక నిషేధం విధించింది. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ఈ అంశాన్ని పలుమార్లు లేవనెత్తారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జూలై 10న ముసాయిదా ఉత్తర్వు జారీ చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరింది. నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ సిఫార్సులను పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంది. కీటకనాశక చట్టం-1968లోని సెక్షన్ 9కింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రిజిస్ట్రేషన్ కమిటీ ఆ సర్టిఫికెట్లను వెనక్కి తీసుకోవాలని, తిరిగి ఇవ్వని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

కుప్పకూలిన మిలిటరీ విమానం..
ఆరుగురు మృతి..



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : రష్యాలోని అమూర్ ప్రాంతంలో టీయూ-95 బాంబర్ అనే మిలిటరీ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలోని ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మరొకరు గాయపడ్డారు. ఈ విషయాన్ని రష్యాకు చెందిన డిఫెన్స్ మినిస్ట్రీ వెల్లడించింది. ఈస్టర్న్ అమూర్ ప్రాంతం క్రాస్నోయారోవో గ్రామంలోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపింది. ప్రమాద సమయంలో మిలిటరీ విమానంలో ఏడుగురు ఉన్నారని వివరించింది." సెప్టెంబర్ 29 రోజున టీయూ-95 ఎయిర్ క్రాఫ్ట్ అమూర్ రీజియన్ లోని గుర్తు తెలియని ప్రదేశంలో ప్రమాదవశాత్తు కుప్పకూలింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆరుగురు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. వారిని తక్షణమే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు" అని డిఫెన్స్ మినిస్ట్రీ స్పష్టం చేసిందని స్టేట్ రన్ టాస్ అనే న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.ప్రాథమిక సమాచారం ప్రకారం టీయూ- 95 ఎంఎస్ బాంబర్ టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే క్రాష్ అయింది. ఎయిర్ క్రాఫ్ట్ లోని ఫ్యూయల్ ట్యాంక్ వద్ద మంటలు చెలరేగి ఫ్యూయల్ ట్యాంక్ పేలిపోయింది. దాంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. ఈ క్రమంలోనే విమానం కుప్పకూలింది. దాంతో ప్రమాద ధాటికి విమానంలోని ఏడుగురు క్రూ సిబ్బందిలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఈ ప్రమాద దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. భారీగా ఎగిసిపడుతున్న మంటల్లో విమానం పూర్తిగా కాలిపోతుండగా అధికారులు మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే మృతదేహాలను వెలికి తీస్తున్నారు. అయితే ప్రమాదం జరగడానికి గల అసలైన కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాద ఘటనపై అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తునకు ఆదేశించారు.

ఈ మేరకు త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి. మరోవైపు ఉక్రెయిన్- రష్యా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా ఉక్రెయిన్ పై రష్యా ప్రతీకార దాడులు చేపట్టింది. ఈ డ్రోన్ దాడుల్లో ఏడుగురు మృతి చెందగా మరో 50 మందికి పైగా గాయాలయ్యాయి.

సీజేపీకి ముంబై స్థానికులు బిగ్ షాక్..



శివాజీ పార్క్‌లో నిరసనలకు నో పర్మిషన్..

హైదరాబాద్, సెప్టెంబర్ 29 : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ(జజ్రో) అక్టోబర్ 02న ముంబైలోని శివాజీ పార్క్ లో భారీ నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే సీజేపీ నిర్ణయాన్ని శివాజీ పార్క్ లోని కొన్ని బృందాలు వ్యతిరేకించాయి. తక్షణమే ఈ పార్క్ ను ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు శివాజీ పార్క్ లోని స్థానిక నివాసితులు సీజేపీ కార్యక్రమం నిర్వహించొద్దని తెలిపారు. దాంతో సీజేపీకి ముంబై స్థానికుల నుంచి షాక్ తగిలినట్లుగా భావించవచ్చు. అటు ముంబై పోలీసులు సైతం ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వలేదు. ఇక ఇదే అంశంపై మాట్లాడిన ముంబై బీజేపీ.. తాము స్థానికులకు మద్దతుగా ఉంటామని ఉంటామని ఎక్స్ లో పోస్టు పెట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా.. అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మేరకు నిరసనల కోసం శివాజీ పార్క్ సందర్శించిన సీజేపీ టీమ్ ను అక్కడి నుంచి వెళ్లిపోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ఘటనపై తాజాగా సీజేపీ స్పందిస్తూ.. వీళ్లంతా బీజేపీ వ్యక్తులే అని కీలక ఆరోపణలు చేసింది. ఈ మేరకు శివాజీ పార్క్ లోని స్థానికులతో ఓ సీజేపీ కార్యకర్త మాట్లాడుతూ.. వీరంతా స్థానిక నివాసితులేనా..? ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పంపించారా..? అనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు సీజేపీ కార్యక్రమానికి ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 2న ముంబైలో ఏం జరుగుతుందనేది ఆసక్తిగా మారింది. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారంపై ప్రతిపక్షాలు మరోసారి గళం విప్పేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఇండియా కూటమి నేతలు రేపు (సెప్టెంబర్ 30) దిల్లీలో కీలక సమావేశం నిర్వహించనున్నారు. కాన్ స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగే ఈ కీలక సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించేందుకు పార్లమెంటులో మరోసారి అభిశంసన తీర్మానాన్ని తీసుకొచ్చే అంశంపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం అందుతోంది.

తోటి జవాన్లపై విచక్షణారహితంగా
కాల్పులు.. నలుగురు మృతి



హైదరాబాద్, సెప్టెంబర్ 29 : జమ్మూ కాశ్మీర్ కతువా జిల్లాలోని బసోహ్లీ హిల్స్ లోని సేవా పవర్ ప్రాజెక్ట్ లో ఉన్న జఖూఖీ క్యాంప్ లో షాకింగ్ ఘటన జరిగింది. ఈ క్యాంప్ లోని ఓ జవాన్ తోటి అధికారులపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో నలుగురు అధికారులు మృతి చెందారు. మృతుల్లో అసిస్టెంట్ కమాండెంట్ కూడా ఉన్నారు. వీరి మధ్య జరిగిన గొడవ కారణంగా కోపోద్రిక్తుడైన జవాన్ ఒక్కసారిగా తన తోటి అధికారులపై కాల్పులకు తెగబడినట్లు తెలుస్తోంది.సీఐఎస్ఎఫ్ క్యాంప్ లో ఈ ఘటన సెప్టెంబర్ 29 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల 40 నిమిషాలకు జరిగినట్లు స్పష్టం అవుతోంది. మృతులు అసిస్టెంట్ కమాండెంట్ అంకిత్ కుమార్ పాండే, సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సింగ్, కానిస్టేబుల్ రఫిక్ అహ్మద్, కానిస్టేబుల్ సందీప్ కుమార్ గా గుర్తించారు. అయితే వీరిపై కాల్పులకు పాల్పడింది. హెడ్ కానిస్టేబుల్ అవధేష్ కుమార్ సింగ్ గా తేలింది. సీఐఎస్ఎఫ్ క్యాంప్ లో వీళ్ల మధ్య గొడవ తర్వాత తన ఏకే-47 తో క్యాంప్ లోకి ప్రవేశించిన అవధేష్ నలుగురు అధికారులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. అలా వారిపై 150 రౌండ్స్ కాల్చినట్లు సీఐఎస్ఎఫ్ వెల్లడించింది. ఈ ప్రమాదంలో వారు తీవ్రంగా గాయపడగా క్షతగాత్రులను హిమాచల్ ప్రదేశ్ లోని ఎన్ హెచ్ పీసీ హాస్పిటల్ కు తరలించారు. అయితే అక్కడ వాళ్లు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇక వెంటనే సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇతరులకు ఆ ప్రాంతంలోకి నిషేధించారు. అవధేష్ కుమార్ ను అరెస్ట్ చేసి పోలీసులకు అప్పగించారు. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి అంశాలను ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు. అవధేష్ కుమార్ అలా కాల్పులకు పాల్పడటానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ఇక ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

పాక్ కొట్టిన దెబ్బ..! చైనా సాయం కోరుతున్న భారత్..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తదనంతర పరిణామాల్లో భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేసింది. దీంతో పాకిస్తాన్ మీదుగా వెళ్లాల్సిన భారత విమానాలు చుట్టు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అలాగే భారీగా చమురు ఖర్చు కావడంతో పాటు విమాన ప్రయాణ ఖర్చులూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా చైనాలోని హోటాన్ మీదుగా విమానాలు నడిపేందుకు అనుమతివ్వాలని డ్రాగన్ ను కోరుతోంది. అయితే ఇన్నాళ్లూ ఈ ప్రతిపాదనపై చైనా స్పందించడం లేదు. కానీ తాజాగా బ్రిక్స్ సదస్సు సందర్భంగా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ భారత్ లో పర్యటించడం, ప్రధాని మోడీతో భేటీ కావడం జరిగాయి.ఈ నేపథ్యంలో మరోసారి చైనా మీదుగా భారత విమానాలు ఎగురనిచ్చే విషయంలో చర్చలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ గగనతల నిషేధం నేపథ్యంలో.. భారత విమానయాన సంస్థలకు ప్రత్యామ్నాయ మార్గంగా జిన్‌జియాంగ్ గగనతలాన్ని ఇచ్చేందుకు భారత్.. చైనాతో చర్చలు జరుపుతోందని ఎన్డీటీవీకి అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. షీ జిన్‌పింగ్ ఢిల్లీ పర్యటనకు ముందు, చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, ఆరు సంవత్సరాలుగా నిలిపివేసిన మార్గాన్ని పునరుద్ధరిస్తూ.. సెప్టెంబర్ 21 నుండి గ్వాంగ్‌జౌ-న్యూఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. కోవిడ్ మహమ్మారి, తదనంతరం భారత్-చైనా సరిహద్దు వెంబడి నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడిన తర్వాత, ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమాన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంలో ఈ పునఃప్రారంభం ఒక భాగం. భారత్-చైనా బంధం పునఃప్రారంభించిన తొలి భారతీయ విమానయాన సంస్థ ఇండిగో. గత అక్టోబర్ లో కోల్‌కతా-గ్వాంగ్‌జౌ మధ్య ఇండిగో సర్వీసులను పునఃప్రారంభించింది. తర్వాత నవంబర్‌లో ఢిల్లీ-గ్వాంగ్‌జౌ మధ్య కూడా భారత్-చైనా ప్రత్యక్ష విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించింది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా ఫిబ్రవరి 1న ఢిల్లీ-షాంఘై సర్వీసులను పునఃప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చైనా మీదుగా ఇతర దేశాలకు వెళ్లేందుకు భారత్ అనుమతులు కోరుతోంది.

సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి



-ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పాలన..
-ప్రతిపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉమ్మడి జిల్లా నుంచి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల లో

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నాయకత్వంలో 33 నెలలుగా ప్రజాపాలన కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, విద్యార్థుల సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాల్సిన అవసరం ఉందని, ఈ సమయంలోనూ ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. సిరిసిల్ల వేదికగా ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు ఒక సందేశం ఇవ్వనున్నారని అన్నారు.ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం క్రమబద్ధీకరణతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజలపై అదనపు పన్నుల భారం మోపకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు .

నిరుద్యోగులకు దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయం, కార్మిక, విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భవిష్యత్‌లోనైనా ప్రతిపక్షాలు తమ వైఖరిని మార్చుకుని తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.



హెలిప్యాడ్, సభాప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు..

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి బుధవారం సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణా రావు, వేముల వీరేశం, బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం రాత్రి పరిశీలించారు.

అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిద్ధం చేసిన హెలిప్యాడ్, అంబేద్కర్ జంక్షన్, నేతన్న జంక్షన్ మీదుగా ముఖ్యమంత్రి కాలినడకన సభా ప్రాంగణానికి వచ్చే రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రహదారి వెంబడి చెత్త, చెదారం లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. బహిరంగ సభ కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, స్టేజీ, గ్యాలరీలు, శిలాఫలకాలు ఏర్పాటు చేసే స్థలం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్.జగన్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె ఎస్ బి కుమారి, ఆర్&బి ఈఈ బీఫ్లా నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి...

-1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు.
-ఎస్పీ మహేష్ బి .గితే.

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సుమారు 1,600 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా కి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సమావేశమైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

అనంతరం ఎస్పీ మహేష్ బి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా బందోబస్తు 12 సెక్టార్లుగా విభజించి సుమారు 1600 (అదనపు ఎస్పీ లు 02, డిఎస్పీ లు 15 , సిఐ/ఆర్ఐ 50 ఎస్ఐ/ఆర్ఎస్ఐ లు 148 , ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 328 , కానిస్టేబుల్ లు 482 , మహిళ సిబ్బంది 121 , హోమ్ గార్డ్స్ 196 , బెటాలియన్ సిబ్బంది 60 , డిస్టిక్ గార్డ్స్ 190 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్తే విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు,సిబ్బందికి కేటాయించిన డ్యూటీ పాయింట్స్ లలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు



నిర్వర్తించాలని , ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో, ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహించాలన్నారు. ఇక్కడ డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన డిఎస్పీ లు, సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



రాజీకి అవకాశం ఉన్న కేసులను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవాలి

-మీడియేషన్ 3.0 డ్రైవ్‌పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజీకి అవకాశం ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సూచించారు.

మంగళవారం జిల్లా కోర్టు హాలులో మీడియేషన్ 3.0 డ్రైవ్‌పై నిర్వహించిన విలేకరుల సమావేశంలో న్యాయమూర్తి పి.నీరజ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, హైకోర్టు మధ్యవర్తిత్వం, మధ్యస్థ పరిష్కార కమిటీ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.రాజీకి అవకాశం ఉన్న వివాదాలను తటస్థ మధ్యవర్తి సమక్షంలో చర్చించుకుని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవడమే మధ్యవర్తిత్వ విధానమని వివరించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పరిష్కారయోగ్యమైన కేసులను గుర్తించి మధ్యవర్తిత్వానికి పంపడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.ముఖ్యంగా వైవాహిక, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర సివిల్ కేసులకు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా సమయం, ఖర్చు, మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు, సోదరులు, బంధువులు, పొరుగువారి మధ్య తలెత్తే వివాదాలను సంబంధాలు దెబ్బతినకుండా పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం కీలకంగా ఉంటుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్యవర్తిత్వ ప్రక్రియ నిర్వహించేందుకు 17 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.లక్ష్మణాచారి, లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసి సిరిసిల్లలో అడుగుపెట్టాలి..



-మూడేళ్లలో సిరిసిల్లకు ఒక్క రూపాయి ఇవ్వలేదు..
-మిడ్‌మానేరు నిర్వాసితులకు రూ.5.04 లక్షలు ఇవ్వాలి..
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

సిరిసిల్లలో సీఎం సభ కోసం మంత్రులు చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదని,12 ఏళ్ల క్రితం సిరిసిల్ల ఎలా ఉండేది, ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలని, అప్పట్లో 'ఉరిసిల్ల'గా ఉన్న సిరిసిల్లను 'సిరుల సిల్ల'గా మార్చిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్‌కు దక్కుతుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రం, దేశంలోనే సిరిసిల్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్‌దేనన్నారు. అయితే గత మూడేళ్లలో ఉపాధి లేక 35 మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. రైతులు, చేనేత కార్మికులకు బీమా పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.మిడ్‌మానేరు ప్రాజెక్టును పూర్తి చేసి నిర్వాసితులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నిర్వాసితుల 90 శాతం సమస్యలను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, ఒక్కో కుటుంబానికి రూ.5.04 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించడంతో పాటు అవసరమైన చోట కారిడార్లు ఏర్పాటు చేయాలని కోరారు.సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని కొడంగల్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మూడేళ్లుగా సిరిసిల్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. సిరిసిల్లలో అభివృద్ధి జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. గతంలో సిరిసిల్లకు నిధులు తీసుకురావడంలో ఆయన చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకోవాలని అన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలను విమర్శించడం తప్ప మరొక పని లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి సిరిసిల్లకు రావాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి పతనం ప్రారంభమైందని, ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల మాటలకు ప్రజలు మోసపోవద్దని, సిరిసిల్ల అభివృద్ధికి కృషి చేసిన కేటీఆర్‌కు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బోయినపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండయ్య మాట్లాడుతూ మిడ్‌మానేరు నిర్వాసితులను ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, నిర్వాసితులకు వెంటనే రూ.5.04 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కుంబాల మల్లారెడ్డి, బోయినపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ డిమాండ్

బలగం టీవీ వేములవాడ;

మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వేములవాడ అర్బన్ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో నిర్వాసితుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిడ్ మానేరు నిర్వాసితులకు రూ.5.04 లక్షల పరిహారం, ఉపాధి అవకాశాల కల్పన, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా నిర్వాసితుల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా నిర్వహించే సభలో నిర్వాసితుల సమస్యలను ప్రస్తావించి, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇటీవల బీజేపీ నాయకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలపై నిర్వహించిన విలేకరుల సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వం కొంతమేర నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించిందన్నారు. అయితే నిర్వాసితుల సమస్యలన్నింటినీ పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిర్వాసితులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, నాయకులు రెడ్డవేని రాజు, కొమిరే అంజన్న, అంజన్న యాదవ్, పోచంపల్లి భాను, కంసాని రాము, తిప్పరవేణి రాజు, పెరంగని మల్లేశం, గణేష్, బూర శేఖర్, సంజీవరెడ్డి, దామోదర్, రెడ్డవేని శ్రీనివాస్, ఎడ్ల హరీష్, చొక్కాల ప్రశాంత్, గడ్డి ప్రశాంత్, ముడికే రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభలో మూడు అంశాలపై సమాధానం చెప్పాలి

-రాజన్న దర్శనానికి తేదీ ప్రకటించాలి..
-నూలు డిపోను సిరిసిల్లకు తీసుకురావాలి
-9వ ప్యాకేజీ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలి..
-బీజేపీ జిల్లా రెడ్డబోయిన అధ్యక్షుడు గోపి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రస్తుతం వేడి మీద ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు నిర్వహించనున్న సభలో ఏమేమి ప్రస్తావిస్తారు,ఎలాంటి హామీలు ఇస్తారు,గతంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేరుస్తారో ప్రజలు ఎదురుచూస్తున్నారని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై తాము మాట్లాడదలుచుకోలేదని, మూడేళ్లలో వాటిని అమలు చేయలేదని, ఇకపై కూడా చేయరనే నమ్మకం తమకు ఉందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీ నేతలు జై శ్రీరామ్' అంటారు కానీ హర హర మహాదేవ్ అనరని వ్యాఖ్యానించారని, అయితే బీజేపీ నాయకులు, కార్యకర్తలంతా హర హర మహాదేవ్ అంటున్నారని అన్నారు. వేములవాడ రాజన్న దర్శనం లేక పేద భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సుమారు 10 నెలలుగా రాజన్న దర్శనానికి దూరంగా ఉన్నారని ఆరోపించారు. రేపటి సభలో సాధారణ భక్తులకు రాజన్న దర్శనం ఎప్పుడు కల్పిస్తారో సీఎం తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ ప్రజలను మోసం చేస్తున్నారని, రాజన్న దర్శనం కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజల సమస్యను ప్రభుత్వం గమనించాలని కోరారు.



చేనేత కార్మికులకు ఉపయోగపడే నూలు డిపోను వేములవాడలో ఎందుకు ఏర్పాటు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ నూలు డిపో ద్వారా సిరిసిల్ల ప్రాంతానికే 90 శాతం ప్రయోజనం ఉంటుందని, వేములవాడ ప్రాంతానికి 10 శాతం మాత్రమే ఉపయోగం ఉంటుందని అన్నారు. నూలు డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం వల్ల అక్కడి కొందరు వ్యక్తులకు రవాణా ద్వారా ప్రయోజనం కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. సభలో నూలు డిపోను సిరిసిల్లకు ఎప్పుడు తీసుకువస్తారో సీఎం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్ ప్రాంతాల్లో 9వ ప్యాకేజీ పనులు ప్రారంభిస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడిచినా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక రైతులకు రెండో పంటకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు సంఘీభావంగా బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు.9వ ప్యాకేజీ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారో రేపటి సీఎం సభలో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మూడు అంశాలపై సీఎం సమాధానం చెప్పాలని, లేకపోతే రానున్న రోజుల్లో మరింత పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

ముఖ్యమంత్రి సభకు హాజరు కాకుంటే రూ.500 జరిమానా?

మహిళా సంఘాల సభ్యులపై ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు..
సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో

బలగం టివి, ఎల్లారెడ్డిపేట

సిరిసిల్ల ముఖ్యమంత్రి బహిరంగ సభకు మహిళా సంఘాల సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని, సభకు హాజరు కాకపోతే రూ.500 జరిమానా విధిస్తామని మహిళా సంఘ నాయకురాలు తమ గ్రూపుల్లో పేర్కొన్నట్లు చెబుతున్న ఆడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బుధవారం సిరిసిల్లలో ముఖ్యమంత్రి బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులను సభకు తరలించేందుకు సంబంధిత సంఘాల నాయకులు సూచనలు చేస్తున్నట్లు సమాచారం. అయితే, సభకు హాజరు కావడం వ్యక్తిగత ఇష్టానుసారం ఉండాల్సి ఉండగా, హాజరు కాకపోతే జరిమానా విధిస్తామని చెప్పడం పట్ల కొంతమంది మహిళా సంఘాల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. "సభకు వెళ్లాలనుకునే వారు స్వచ్ఛందంగా వెళ్తారు.. వెళ్లకపోతే జరిమానా ఎందుకు?" అంటూ కొంతమంది మహిళా సంఘాల సభ్యులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. సభకు హాజరుకావడం విషయంలో ఒత్తిడి చేయడం, జరిమానా పేరుతో భయపెట్టడం సరికాదని వారు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియోలో నిజానిజాలు ఏమిటి? ఆ ఆడియోలో మాట్లాడుతున్న వ్యక్తి ఎవరు? నిజంగానే మహిళా సంఘాల సభ్యులకు రూ.500 జరిమానా విధించాలని ఏదైనా నిర్ణయం తీసుకున్నారా? లేక స్థానిక స్థాయిలో ఎవరి సూచనల మేరకు ఈ ప్రకటన వెలువడిందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

వైరల్ అవుతున్న ఆడియో ఆధారంగా మాత్రమే ఆరోపణలను నిర్ధారించలేమని, సంబంధిత మహిళా సంఘాల



నాయకులు, అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.మహిళా సంఘాల సభ్యులపై సభకు హాజరు కావాలంటూ ఒత్తిడి చేస్తున్నారా? రూ.500 జరిమానా విధిస్తామని చెప్పడం వెనుక అసలు కారణమేంటి? అనే అంశాలు ప్రస్తుతం సిరిసిల్లలో చర్చనీయాంశంగా మారాయి.



యువ క్రికెటర్ అక్షరకు కేటీఆర్ అభినందనలు


-మంచి కోచ్‌తో పాటు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ

బలగం టీవీ, గంభీరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన యువ మహిళా క్రికెటర్ అక్షరను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.హైదరాబాద్ లో కేటీఆర్ ని అక్షర మర్యాదపూర్వకంగా కలిశారు.

అక్షరతో మాట్లాడిన కేటీఆర్ ఆమె క్రికెట్ ప్రస్థానం, సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న అక్షర.. ఆరో తరగతి నుంచే క్రికెట్ ఆడటం ప్రారంభించానని, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో అండర్-19తో పాటు రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ప్రాతినిధ్యం వహించినట్లు కేటీఆర్‌కు వివరించింది.

అక్షర ప్రతిభను అభినందించిన కేటీఆర్ ఆమెను శాలువాతో సత్కరించారు. మంచి కోచ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు క్రికెట్‌లో ఎదిగేందుకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేటీఆర్ అందించిన ప్రోత్సాహంపై అక్షర సంతోషం వ్యక్తం చేసింది. భవిష్యత్‌లో భారత క్రికెట్ జట్టుకు ఎంపికై రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది.



భక్తుల సౌకర్యాలే కేంద్రంగా వేములవాడ అభివృద్ధి

-వేములవాడను ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం..

-మంత్రి పొన్నం ప్రభాకర్

బలగం టీవీ,వేములవాడ:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజాపాలన ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, వేముల వీరేశంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. తరతరాలుగా భక్తులు రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారని, అందుకే ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.ఆలయ అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం మాత్రమే కాదని, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, అన్నదాన సత్రం, గోశాల, వసతి, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సి ఉందన్నారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం గతంలో ప్రజలు, భక్తులు చేసిన పోరాటాలను ప్రభుత్వం గౌరవిస్తోందని అన్నారు. భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించిందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణాల్లో జాప్యం లేకుండా, నాణ్యతలో రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.



వేములవాడతో పాటు భద్రాద్రి, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం తదితర ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వేములవాడను తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ దేవాలయాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. తెలంగాణ సంస్కృతిలో బోనాలు, బతుకమ్మ, జాతరలు, ఉత్సవాలు భాగమని పేర్కొంటూ అన్ని దేవాలయాల పట్ల ప్రభుత్వం గౌరవం, విశ్వాసంతో వ్యవహరిస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు సమన్వయంతో పనిచేస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వేములవాడ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తుల సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన పనులను పూర్తి చేయిస్తామని అన్నారు .తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



అక్రమ ఇసుక రవాణాకు యత్నం.. నలుగురిపై కేసు నమోదు

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని పదిరే మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులపై ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేశారు. రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు అక్కడికి చేరుకోవడంతో, పోలీసులను గమనించిన నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పదిరే మానేరు వాగు వద్ద రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక రవాణాకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అప్రమత్తమై సంబంధిత ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. పోలీసుల రాకను గమనించిన కొందరు వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పదిర గ్రామానికి చెందిన సుధాకర్, తిరుపతి, రాజన్నపేట గ్రామానికి చెందిన నర్సింలు, బొప్పాపూర్ గ్రామానికి చెందిన కుమార్తె కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్. రమేష్ వెల్లడించారు. అనుమతులు లేకుండా వాగులు, నదుల నుంచి ఇసుకను తవ్వడం, తరలించడం చట్టపరంగా నేరమని పోలీసులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు.

నేతన్నల ఉసురు ప్రభుత్వానికి కనిపించదా..?

-35 మంది నేత కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

-హామీలు నెరవేర్చిన తర్వాతే సిరిసిల్లలో అడుగుపెట్టాలి



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

నేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట నేత కార్మికులు నిరసన చేపట్టారు. నేతన్నల కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి కొరత, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల నేత రంగంలో కొంతకాలంగా సంక్షోభ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఉపాధి లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులతో నేత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో పలువురు నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆత్మహత్య చేసుకున్న 35 మంది నేత కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, ఆయా కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా స్థిరమైన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నేత కార్మికుల ఆత్మహత్యలను కేవలం గణాంకాలుగా చూడకుండా, బాధిత కుటుంబాల భవిష్యత్తుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నేతన్నల సమస్యలపై ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అమలు చేయడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతే సిరిసిల్లలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పాటు గడువు ప్రకటించాలని కోరారు.సిరిసిల్ల టెక్స్‌టైల్ రంగానికి కేంద్రబిందువుగా ఉన్నప్పటికీ నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంలో సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి పెట్టుబడులను తీసుకురావాలని, తద్వారా వేలాది మంది నేత కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.

సిరిసిల్లలోనే పని, సిరిసిల్లలోనే ఉపాధి, నేతన్నల కుటుంబాల్లోనే వెలుగు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా నేత కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. నేతన్నలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

టైడ్స్ పనితీరు మరింత మెరుగు పడాలి..

-టైడ్స్ సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

టైడ్స్ పనితీరు మరింత మెరుగు పడాలని టైడ్స్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ & స్కిల్స్ / ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ & రీసెర్చ్ , సిరిసిల్ల ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక సాధారణ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సొసైటీకి చెందిన 9 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టైడ్స్ సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సంస్థ పనితీరును మరింత మెరుగుపరచడానికి పలు సూచనలు చేశారు. అలాగే డ్రైవర్ శిక్షణ, రోడ్డు భద్రత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి రవాణా శాఖకు నిరంతర సహకారం అందించాలని సూచించారు. సంస్థ పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వైస్ చైర్మన్ పదవిని ఏర్పాటు చేయడానికి సొసైటీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ పదవిని అదనపు రవాణా శాఖ కమిషనర్ నిర్వహించనున్నారు.సమావేశంలో 2025–26 ఆర్థిక సంవత్సరంలో టైడ్స్/ ఐడీ టీఆర్ సాధించిన ముఖ్యమైన విజయాలు, పురోగతి వివరాలను సభ్యులకు వివరించి చర్చించారు. అలాగే సమావేశం ముందుంచిన పరిపాలన, ఆర్థిక ప్రతిపాదనలకు సొసైటీ సభ్యులు ఆమోదం తెలిపారు.



2026–27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన ఆదాయ, వ్యయాలను కూడా సమావేశంలో ప్రవేశపెట్టగా, సొసైటీ సభ్యులు వాటికి ఆమోదం తెలిపారు.

అదేవిధంగా టైడ్స్/ ఐడీ టీఆర్ ద్వారా మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలను విస్తృతంగా అన్వేషించాలని, అలాగే మైనింగ్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

మహిళల సాధికారత, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, ఉద్యోగ హామీతో మహిళా డ్రైవర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తే, ప్రభుత్వ నిధుల ద్వారా అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ ప్రతిపాదనను సొసైటీ సభ్యులు అభినందించారు.

నాణ్యమైన డ్రైవర్ శిక్షణ, రోడ్డు భద్రత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ఆధారిత శిక్షణలో సిరిసిల్లను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, టైడ్స్ ప్రిన్సిపాల్ దురై మురుగన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయండి

మంత్రికి జర్నలిస్టుల వినతి

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టులుగా సేవలందిస్తున్న తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు సోమవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ తమ వృత్తిని కొనసాగిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సొంత నివాస స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు మంత్రికి వివరించారు. నాలుగు దశాబ్దాలుగా జర్నలిజాన్ని నమ్ముకుని ప్రజలకు సేవ చేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించి, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన వివిధ పత్రికలజర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, బండారి బాల్ రెడ్డి , పెంటం శ్రీనివాస్, పద్మ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల సభకు భారీగా తరలిరావాలి..



- ప్రజా సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

బలగం టీవీ, గంభీరావుపేట:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై, మాట్లాడుతూ

సిరిసిల్ల ప్రజలు గత పాలనతో విసిగిపోయారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువత, నేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.సిరిసిల్ల ప్రాంతం, జిల్లా రైతులు, పద్మశాలి నేత కార్మికులు, యువత, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో స్పష్టమైన సందేశం ఇవ్వనున్నారని తెలిపారు. గత పదేళ్ల పాలనలో సిరిసిల్ల ప్రాంతానికి జరిగిన నష్టం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లభించిన ప్రోత్సాహాన్ని కూడా ప్రజలకు వివరించనున్నారని పేర్కొన్నారు.సి ఎం సభ కీ అంచనాలకు మించి పెద్ద సంఖ్యలో యువత, రైతులు, మహిళలు, ఇతర వర్గాల ప్రజలు సభకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి ఇచ్చే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులై ఇంకా ప్రయోజనం పొందని వారికి వాటిని అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, తిరుపతి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ వీర్, కాంగ్రెస్ నాయకులు పర్శ హన్మండ్లు, కోమిరిచేట్టి తిరుపతి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జోగు సురేష్, నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగించుకోవాలి..

-తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి..
-పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి..
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 9వ పోషణ మాసంలో భాగంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ఎల్లారెడిపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 10 నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. జిల్లాలో మొత్తం 586 కేంద్రాలు ఉన్నాయని, పిల్లలు, గర్భిణులు, బాలింతలు కలిపి 40 వేల మంది సేవలు పొందుతున్నారని తెలిపారు ఇంట్లో, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు

జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు.

ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు నమోదు చేయడంతో వారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతంతో పాటు ఇతర పోషక ప్రాంతాలు



అందిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.

పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు.

తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి..

దేశంలో దాదాపు 54 శాతం మంది మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారని, రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ ఎన్ సీ పరీక్షలకు వచ్చే గర్భిణులకు భోజనం ఇవ్వాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలి..

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని దీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, తహసీల్దార్ రజనీ, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పద్మశాలి భవన్‌కు రూ.2 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల..

ముమ్మరం కానున్న భవన్ నిర్మాణ పనులు – హర్షం వ్యక్తం చేస్తున్న సిరిసిల్ల పద్మశాలీలు..

బలగం టీవీ, సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పద్మశాలి భవన్ నిర్మాణానికి సంబంధించి గతంలో చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది. సుమారు రూ.2 కోట్ల మేర నిధులను కాంట్రాక్టర్ ఖాతాలో అధికారులు జమ చేసినట్లు తెలిపారు. పద్మశాలి భవన్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన ముఖ్యమంత్రి రూ.2 కోట్ల నిధులను విడుదల చేయడంతో భవన్ నిర్మాణ పనులు తిరిగి వేగం పుంజుకోనున్నాయి.

నిధులు విడుదల కావడంతో పద్మశాలి భవన్ నిర్మాణ పనులు ముమ్మరం కానున్న నేపథ్యంలో సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు, పద్మశాలీలు హర్షం వ్యక్తం చేశారు. నిధుల విడుదలకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌లకు సిరిసిల్ల పద్మశాలీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి భవన్ నిర్మాణం పూర్తయితే జిల్లా కేంద్రంలోని పద్మశాలీలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

యువతలోనూ పెరుగుతున్న గుండె జబ్బులు..
ఛాతీ నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు..

- అత్యవసర పరిస్థితిలో 108కి కాల్ చేయడం మర్చిపోవద్దు..
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:



ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ సమాఖ్య (WHF), ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో నిర్వహిస్తుంది. గుండెపోటుతో సహా హృదయ సంబంధ వ్యాధుల (CVD) గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం ప్రపంచ హృదయ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 2026 సంవత్సరానికి, ఈ ప్రచారం 'డోంట్ మిస్ ఎ బీట్' అనే ప్రధాన ఇతివృత్తం మరియు నినాదంతో కొనసాగుతోంది.

తెలంగాణలోని EMRI GHS సేవలు, గుండె సంబంధిత అత్యవసర రోగుల ప్రాణాలను కాపాడే ఒక కీలకమైన మిషన్‌గా పనిచేస్తున్నాయి. ప్రాణాపాయకరమైన గోల్డెన్ అవర్‌లో, ఈ సేవలు ఉచితంగా 24X7 అత్యవసర సేవలను అందిస్తూ, రోగులకు తక్షణ ప్రీ-హాస్పిటల్ సంరక్షణను అందించి, వారిని వీలైనంత త్వరగా ఆసుపత్రులకు తరలిస్తాయి. స్పందించిన మొత్తం 8,08,755 కేసులలో, 3% (22,699) కేసులు కేవలం గుండె సంబంధిత సమస్యల వల్లనే నమోదయ్యాయి. ఛాతీ నొప్పికి సంబంధించిన కేసులు నెలకు సగటున 1,892 చొప్పున, అంటే రోజుకు 62 చొప్పున నమోదయ్యాయి.

ఒకప్పుడు గుండె సంబంధిత సమస్యలు కేవలం వృద్ధులకు—ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారికి—మాత్రమే పరిమితమని భావించేవారు. అయితే, నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది; వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు గుండె జబ్బుల బారిన పడుతుండటం గమనార్హం. నమోదైన కేసులలో దాదాపు 60 శాతం (13,508) 31 నుండి 60 ఏళ్ల మధ్య వయసున్న వారిలోనే కనిపించాయి.

లింగాల వారీగా గుండె సంబంధిత అత్యవసర కేసుల విశ్లేషణ:

2025 సంవత్సరానికి గాను EMRI గ్రీన్ హెల్త్ సర్వీసెస్ నుండి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించగా, మహిళలతో పోలిస్తే పురుషులలోనే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని తేలింది. పురుషులలో 12,098 కేసులు (53%) నమోదు కాగా, మహిళలలో 10,607 కేసులు (47%) నమోదయ్యాయి. ఈ వ్యత్యాసానికి జీవసంబంధమైన కారకాలు మరియు పురుషులలో ధూమపానం, అధిక మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారం, మరియు శారీరక శ్రమ లేకపోవడం వంటి ప్రమాదకర ప్రవర్తనలు ఎక్కువగా ఉండటం వంటి అంశాల కలయిక కారణం కావచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం, మరియు అధిక కొలెస్ట్రాల్ వంటి అంతర్లీన ఆరోగ్య పరిస్థితులు కూడా గుండె జబ్బుల ప్రమాదానికి దోహదపడవచ్చు.

నివాస ప్రాంతాల వారీగా ఛాతీ నొప్పి కేసుల విశ్లేషణ:

నమోదైన గుండె సంబంధిత సమస్యల కేసులలో, పట్టణ ప్రాంతాలు అత్యధికంగా 16,198 (71%) కేసులతో మొదటి స్థానంలో ఉండగా, గ్రామీణ ప్రాంతాలు 5,094 (23%) కేసులతో తర్వాతి స్థానంలో ఉన్నాయి. గిరిజన ప్రాంతాల వాటా 1,407 (6%) కేసులుగా ఉండి, నమోదైన కేసులలో ఇది అత్యల్పం. సకాలంలో వైద్య సహాయం కోరే ధోరణి మరియు జనాభా సంఖ్య వంటి అంశాలు దీనికి కారణం కావచ్చు.

EMRI తెలంగాణ ప్రకారం, యువకులు గుండె జబ్బుల బారిన పడుతున్నందున, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జీవనశైలి మార్పులు, ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు మరియు క్రమం తప్పని శారీరక శ్రమతో కూడిన నివారణ హృద్రోగ చికిత్సయే భవిష్యత్ మార్గంగా ఉండాలి.

ఈ సంవత్సరం ప్రపంచ హృదయ దినోత్సవ నినాదం "ఒక్క క్షణాన్ని కూడా నిర్లక్ష్యం చేయవద్దు" మనకు గుర్తుచేస్తున్నట్లుగా, గుండె కొట్టుకోవడంలో ఏ చిన్న తేడానైనా లేదా ఛాతీలో ఏదైనా అసౌకర్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. గుండెపోటు వంటి గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు సంభవించే కీలకమైన 'గోల్డెన్ అవర్'లో స్పందించడం ప్రాణాలను కాపాడగలదు. ఛాతీ నొప్పి ప్రారంభమైన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయడం, లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం, మరియు సమతుల్య ఆహారం, వ్యాయామ ఆధారిత జీవనశైలిని అలవర్చుకోవడం అనేవి గుండె జబ్బుల ముప్పు నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ఉన్న ప్రధాన మార్గాలు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు..



- భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం పోలీస్ ఉన్నతాధికారులు పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్టీ జోన్–I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐజీఎన్., వీ.బీ. కమలాసన్ రెడ్డి, ఐజీఎన్. (రిటైర్డ్), ఓఎన్‌డీ, ఐఎన్‌డబ్ల్యూ, డైరెక్టర్, టీజీఐసీసీసీ, సీఎం భద్రత విభాగం ఎస్పీ చక్రవర్తి, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో పోలీస్ అధికారులు రిహార్సల్స్ నిర్వహించారు. రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల కాన్వాయ్ రాకపోకలు, బారికేడ్ల ఏర్పాటు తదితర భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఉన్నతాధికారులు సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.

పురపాలక సంఘ సాధారణ సమావేశంలో 8 అంశాలకు ఆమోదం..

- శానిటేషన్, వాటర్ సప్లై నిర్వహణకు రూ.5 లక్షలు కేటాయింపు..
- వాహనాల టైర్ల మార్పిడి, వైకుంఠ రథం మరమ్మతులకు రూ.2.76 లక్షల నిధులు..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి అధ్యక్షతన ఈ నెల పురపాలక సంఘ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజల అవసరాలు, పురపాలక సంఘ పరిధిలోని వార్డుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంతో పాటు వాటర్ సప్లై నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు రూ.5 లక్షల నిధులను కేటాయించేందుకు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా రోజువారీ పారిశుద్ధ్య నిర్వహణలో వినియోగిస్తున్న వాహనాలకు అవసరమైన టైర్ల మార్పిడి, వైకుంఠ రథం మరమ్మతులు తదితర పనుల కోసం జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.2,76,000 నిధులను కేటాయించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.



ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం లక్ష్యంగా మొత్తం 8 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించి సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టినట్లు అధ్యక్షురాలు తెలిపారు. ఈ అంశాలపై గౌరవ పాలకవర్గ సభ్యులతో విస్తృతంగా చర్చించిన అనంతరం, మొత్తం 8 అంశాలకు సమావేశంలో ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఖదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్‌లో ఘనంగా వరల్డ్ హార్ట్ డే వేడుకలు

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్‌లో వరల్డ్ హార్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా హృదయ ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని వైద్యులు వివరించారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలతో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం, ధూమపానం మరియు ఇతర అనారోగ్యకరమైన అలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో అశ్విని హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో పతకాల పంట.. మహిళల రిలే జట్టుకు స్వర్ణం!



బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడలు 2026లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన కొనసాగిస్తున్నారు. పదో రోజు పోటీల్లో భారత మహిళల 4x400 మీటర్ల రిలే జట్టు అద్భుత విజయాన్ని సాధించి పసిడి పతకాన్ని ముద్దాడింది. కిరణ్ పహల్, ఎమ్.ఆర్. పూవమ్మ, ప్రాచీ చౌదరి, విద్యా రామరాజ్‌లతో కూడిన భారత జట్టు 3 నిమిషాల 29.69 సెకన్లలో రేసును పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచింది.

పోటీలో బలమైన బహ్రెయిన్ (వెండి), చైనా (కాంస్యం) జట్లను వెనక్కి నెట్టి భారత మహిళలు అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఆసియా గేమ్స్‌లో భారత అథ్లెటిక్స్ టీమ్‌కు దక్కిన తొలి స్వర్ణం ఇదే కావడం విశేషం. 1982 నుంచి ఈ విభాగంలో భారత మహిళల జట్టు వరుసగా పతకాలు సాధిస్తుండగా, 2018 ఆసియా గేమ్స్‌లోనూ భారత్ స్వర్ణం సాధించిన సంగతి విదితమే.

విద్యా రామరాజ్ అరుదైన రికార్డు

తమిళనాడుకు చెందిన సీనియర్ అథ్లెట్ విద్యా రామరాజ్ ఈ విజయంతో అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. ఈ ఆసియా గేమ్స్‌లోనే ఆమెకు ఇది మూడో పతకం కావడం విశేషం. అంతకుముందు 4x400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజతం, 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్యం గెలుచుకున్న విద్యా.. తాజా స్వర్ణంతో ఒకే ఆసియా గేమ్స్‌లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలు గెలిచిన అథ్లెట్‌గా చరిత్ర సృష్టించారు.

పురుషుల 4x400 మీటర్ల రిలే జట్టుకు కాంస్యం

పురుషుల 4x400 మీటర్ల రిలే విభాగంలో ధర్మవీర్ చౌదరి, మను టి, జై కుమార్, విశాల్ టీకేలతో కూడిన భారత బృందం కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. వీరు 3 నిమిషాల 01.61 సెకన్లలో రేసును పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగినప్పటికీ స్వర్ణం సాధించలేకపోయారు. ఈ రేసులో జపాన్ (3:00.75) స్వర్ణం గెలవగా, ఖతార్ (3:00.93) రజతం దక్కించుకుంది.

మిక్స్‌డ్ 4x100 మీటర్ల రిలేలో కాంస్యం

గుర్విందర్‌వీర్ సింగ్, స్నేహ, అనిమేష్ ఖజుర్, హరిత భద్రలతో కూడిన భారత మిక్స్‌డ్ 4x100 మీటర్ల రిలే టీమ్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. భారత రన్నర్లు 41.06 సెకన్లలో రేసును పూర్తి చేశారు. చివరి లెగ్‌లో హరిత అందించిన పవర్‌ఫుల్ ఫినిషింగ్‌తో భారత్‌కు మూడో స్థానం దక్కింది. ఈ విభాగంలో చైనా (40.78 సెకన్లు) స్వర్ణం, థాయిలాండ్ (40.87 సెకన్లు) రజతం గెలుచుకున్నాయి.

వర్షంతో క్వార్టర్ ఫైనల్స్ రద్దు..

అక్టోబర్ 1న శ్రీలంకతో భారత్ ఢీ

బలగం టీవీ, హైదరాబాద్



నాగోయాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ఆసియా క్రీడల పురుషుల క్రికెట్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు రద్దయ్యాయి. సోమవారం పాకిస్థాన్-హాంకాంగ్, భారత్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయ్యాయి. మంగళవారం నేపాల్-శ్రీలంక, బంగ్లాదేశ్-మలేషియా మ్యాచ్‌లకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది.

క్వార్టర్ ఫైనల్స్‌లో తమ తమ జట్ల కంటే మెరుగైన సీడింగ్ కలిగిన జట్లుగా ఉన్న బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. దీంతో అక్టోబర్ 1న జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్-బంగ్లాదేశ్, భారత్-శ్రీలంక తలపడనున్నాయి.

గురువారం ఉదయం 5 గంటలకు పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య తొలి సెమీఫైనల్ జరగనుండగా.. అదే రోజు మధ్యాహ్నం 10 : 30 గంటలకు భారత్, శ్రీలంక మధ్య రెండో సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. హాంగ్‌జౌలో మూడేళ్ల క్రితం జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత్.. ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది.

డబ్ల్యూపీఎల్ 2027కు జట్ల కసరత్తు

ముంబై ఇండియన్స్ నుంచి జి. కమలిని విడుదల.. అక్టోబర్ 28న వేలం

బలగం టీవీ, హైదరాబాద్

డబ్ల్యూపీఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందు ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్, రిలీజ్ జాబితాలను ప్రకటించాయి. అక్టోబర్ 28న కొచ్చిలో వేలం జరగనుండగా.. ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను ప్రకటించేందుకు బీసీసీఐ సెప్టెంబర్ 28ను గడువుగా నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్ తమ జాబితాలను వెల్లడించాయి.మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ నుంచి ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత జట్టు సభ్యురాలు జి. కమలిని విడుదలైంది. 2025 సీజన్‌లో ముంబై తరపున డబ్ల్యూపీఎల్‌లో అరంగేట్రం చేసిన కమలినితో పాటు సైకా ఇషాక్, త్రివేణి వశిష్ఠ, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, క్రాంతి రెడ్డి, పూనమ్ ఖేమ్నార్‌లను కూడా జట్టు విడుదల చేసింది.

ఢిల్లీ క్యాపిటల్స్ స్నేహా రాణా, లిజెల్లీ లీ, అలానా కింగ్, తానియా భాటియా సహా ఆరుగురిని విడుదల చేసింది. గుజరాత్ జెయింట్స్ డానీ వ్యాట్, ఆయుషి సోని, టిటాస్ సాధు, శివాణి సింగ్‌లను వదులుకుంది. ఆర్‌సీబీ గ్రేస్ హారిస్, లిన్సే స్మిత్, దయాళన్ హేమలత, గౌతమి నాయక్‌లను విడుదల చేసింది. యూపీ వారియర్స్ ఆశా శోభన, డియాండ్రా డాటిన్, కిరణ్ నవ్‌గిరే, శ్వేతా సెహ్రావత్, అమీ జోన్స్, క్లోయ్ ట్రయాన్‌లను రిలీజ్ చేసింది.

డబ్ల్యూపీఎల్ 2027 సీజన్ జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు జరగనుంది.

రిటైన్ చేసిన ప్రధాన ఆటగాళ్లు:

ఢిల్లీ క్యాపిటల్స్ – జెమిమా రోడ్రిగ్స్, షఫాలీ వర్మ, అన్నాబెల్ సదర్లాండ్, మారిజేన్ కాప్, లారా వోల్వార్డ్, శ్రీ చరణి తదితరులు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

మోక్షజ్ఞ డెబ్యూ మూవీపై భారీ ప్లాన్..

సెకండాఫ్‌లో చాలా మార్పులు చేసిన బాలకృష్ణ..!



నందమూరి అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న మోక్షజ్ఞ తేజ సినీ అరంగేట్రంపై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. బాలకృష్ణ వారసుడిగా మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేసేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ చిత్రానికి 'బింబిసార' ఫేమ్ మల్లిడి వశిష్ఠ దర్శకత్వం వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ సినిమాకు 'సింబా' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మోక్షజ్ఞను హీరోగా పరిచయం చేసే విషయంలో బాలకృష్ణ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు వశిష్ఠ చెప్పిన కథపై బాలయ్య సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. ముఖ్యంగా సెకండాఫ్‌లో భావోద్వేగాలను మరింత బలంగా చూపించేందుకు కొన్ని మార్పులు, చేర్పులు సూచించినట్లు సమాచారం.మాస్ ప్రేక్షకుల పల్స్‌పై మంచి అవగాహన ఉన్న బాలకృష్ణ సూచనలను దర్శకుడు పరిగణనలోకి తీసుకుని స్క్రిప్ట్‌ను మరింత పకడ్బందీగా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌పై వినిపిస్తున్న మరో ఆసక్తికరమైన వార్త బాలకృష్ణ పాత్రకు సంబంధించినది. సినిమాలో బాలకృష్ణ కూడా కీలకమైన పాత్రలో కనిపించనున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో కథను మలుపు తిప్పే సమయంలో ఆయన తెరపైకి వస్తారని, మోక్షజ్ఞకు తండ్రి పాత్రలోనే కనిపించే అవకాశం ఉందని టాక్. అదే నిజమైతే తొలిసారి బాలకృష్ణ, మోక్షజ్ఞలను ఒకే ఫ్రేమ్‌లో చూసే అవకాశం నందమూరి అభిమానులకు దక్కనుంది. అయితే బాలయ్య పాత్రపై కూడా ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. మోక్షజ్ఞను సాధారణ మాస్ లేదా లవ్‌స్టోరీతో కాకుండా సరికొత్త జానర్‌లో పరిచయం చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమా చారం. ఈ సినిమా సోషియో ఫాంటసీ నేపథ్యంలో టైమ్ ట్రావెల్, పునర్జన్మ అంశాలతో తెరకెక్కనుందని ప్రచారం జరుగుతోంది. దర్శకుడు వశిష్ఠ గతంలో 'బింబిసార'తో సోషియో ఫాంటసీ జానర్‌ను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చిరంజీవితో ఆయన రూపొందిస్తున్న 'విశ్వంభర'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మోక్షజ్ఞ తొలి సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహించనున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. ఇక హీరోయిన్ విషయంలో కూడా ఓ ఆసక్తికరమైన పేరు వినిపిస్తోంది. మోక్షజ్ఞ సరసన శ్రీలీలను తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 'భగవంత్ కేసరి'లో బాలకృష్ణతో కలిసి నటించిన శ్రీలీల.. ఇప్పుడు ఆయన తనయుడు మోక్షజ్ఞతో జోడీ కడితే ఈ కాంబినేషన్‌పై మంచి ఆసక్తి ఏర్పడే అవకాశం ఉంది.అయితే హీరోయిన్ ఎంపికపై కూడా అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

ప్రభాస్ 'ఫౌజీ' లెటర్ బాక్స్ రివ్యూ వైరల్..

బాహుబలి రికార్డులు బద్దలే..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్..'సీతారామం' డైరెక్టర్ హను రాఘవపూడి కాంబినేషన్ లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మూవీ 'ఫౌజీ'. ఈ మూవీకోసం భారత్ నుంచే కాకుండా ప్రపంచ దేశాల సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ మూవీ డిసెంబర్ 3న థియేటర్లలోకి వచ్చేందుకు ప్లాన్ చేసినా సినిమా కొంచెం వెనక్కు వెళ్లినట్లు స్పష్టం అవుతోంది. అయితే చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ ఇటీవల ప్యారడైజ్ మూవీ ప్రీ- రిలీజ్ ఫంక్షన్ లో ఈ చిత్ర నిర్మాత వై.రవిశంకర్ ఇదే విషయాన్ని స్వయంగా ప్రకటించారు. ఫౌజీ మూవీ కొంచెం వెనక్కి వెళ్తోందని.. ఇది వేరే లెవెల్ సినిమా. ప్రభాస్ ను 'బాహుబలి' తర్వాత మళ్లీ అంత గొప్పగా చూపించే చిత్రమిదేనని.. కచ్చితంగా ప్రేక్షకులకు జీవితాంతం గుర్తుండిపోతుందని స్పష్టం చేశారు. దాంతో ఫౌజీ మూవీ వాయిదా దాదాపు ఖరారైనట్లుగా భావించవచ్చు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్..'సీతారామం' డైరెక్టర్ హను రాఘవపూడి కాంబినేషన్ లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మూవీ 'ఫౌజీ'. ఈ మూవీ కోసం భారత్ నుంచే కాకుండా ప్రపంచ దేశాల సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ మూవీ డిసెంబర్ 3న థియేటర్లలోకి వచ్చేందుకు ప్లాన్ చేసినా సినిమా కొంచెం వెనక్కు వెళ్లినట్లు స్పష్టం అవుతోంది. అయితే చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ ఇటీవల ప్యారడైజ్ మూవీ ప్రీ- రిలీజ్ ఫంక్షన్ లో ఈ చిత్ర నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ ఇదే విషయాన్ని స్వయంగా ప్రకటించారు. ఫౌజీ మూవీ కొంచెం వెనక్కి వెళ్తోందని.. ఇది వేరే లెవెల్ సినిమా. ప్రభాస్ ను 'బాహుబలి' తర్వాత మళ్లీ అంత గొప్పగా చూపించే చిత్రమిదేనని.. కచ్చితంగా ప్రేక్షకులకు జీవితాంతం గుర్తుండిపోతుందని స్పష్టం చేశారు. దాంతో ఫౌజీ మూవీ వాయిదా దాదాపు ఖరారైనట్లుగా భావించవచ్చు. ఇక ఫౌజీ మూవీ జనవరిలో వచ్చే అవకాశాలు ఉన్నా జనవరిలో ఇప్పటికే అరడజను సినిమాలకు పైగా ఉన్నాయి. అయితే దేశభక్తి తరహా సినిమా కావడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని నెట్టింట చర్చ జరుగుతోంది. అయితే ఫైనల్ గా రిలీజ్ డేట్ పై మేకర్స్ ఏం ప్లాన్ చేస్తారో చూడాల్సి ఉంది. అయితే తాజాగా సామాజిక మాధ్యమాల్లో ప్రభాస్ ఫౌజీ లెటర్ బాక్స్ రివ్యూ అంటూ ఒక పోస్టు తెగ వైరల్ అవుతోంది. ఈ మూవీ ఎలా ఉండబోతుందన్న అంశంపై ఫౌజీ చిత్రం కోసం పనిచేసే ఓ యువకుడు వెల్లడించడం విశేషం.

ఈ అవార్డు వారికే అంకితం

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను సంతోషంలో మునిగి తేలుతున్నది. ఆమె నటించిన తాజా సినిమా



'గాంధారి' ఇటీవలే ఓటీటీలో విడుదలై విశేష స్పందన చూరగొనడమేకాక, కథానాయిక తాప్సీకి 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్ -- 2026' అవార్డుని కూడా కట్టబెట్టింది. ఈ సందర్భంగా తాప్సీ మాట్లాడుతూ 'ఎలాంటి ప్లానింగ్ లేకుండానే నా సినీప్రయాణం మొదలైంది.ప్రతి ఏడాదీ నేను ఏదో ఒక అవార్డు గెలుచుకుంటున్నానంటే కారణం, నా తోటి నటీమణులే. వాళ్లు తమ అభినయంతో ప్రమాణాలకు పెంచకపోతే.. వాటిని అందుకునేందుకు నేను శ్రమించేదాన్ని కాదేమో. ఇండస్ట్రీలో మంచి పాత్రల కోసం తపించే ప్రతి మహిళకూ ఈ అవార్డు అంకితం. నా చుట్టూ ఉన్న సాధారణ మహిళల జీవితాలే నా పాత్రలకు ప్రేరణ. ఆ జీవితాలను తెరపై ప్రతిబింబించడమే నాలక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది తాప్సీ పన్ను.

ఓటీటీలోకి సర్దార్ 2



కోలీవుడ్ స్టార్ హీరో కార్తి సినిమాలకు అటు తమిళంతోపాటు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆవారా మూవీ నుంచి ఆయనకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. అందువల్ల కార్తి ప్రతి సినిమా తమిళంతోపాటు తెలుగులోనూ అదే రోజు రిలీజ్ అవుతుంది. ఇక ఆయన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలనే నమోదు చేశాయి. అయితే ఇటీవల రిలీజైన సర్దార్ 2 మూవీ ప్రేక్షకులను కాస్త నిరాశ పరిచింది. 2023 లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'సర్దార్' ఇది సీక్వెల్ గా తెరకెక్కింది. అయితే సెప్టెంబర్ 10 న వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఆశించినంత విజయం సాధించలేకపోయింది. దాంతో ఈ మూవీ రిలీజ్ అయిన మూడు వారాల్లోనే ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా అక్టోబర్ 1 వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుంది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఇందుకు సంబంధించిన వివరాలను అమెజాన్ ప్రైమ్ తాజాగా వెల్లడించింది. థియేటర్లలో పెద్దగా విజయం సాధించని సర్దార్ 2 మూవీ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో ఏ విధంగా ప్రేక్షకుల నుంచి ఆదరణ లభిస్తుందో చూడాలి. వాస్తవానికి ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి పార్ట్ సర్దార్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దాంతో ఈ సీక్వెల్ పై కార్తి ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. కానీ మూవీ అనూహ్యంగా ఫ్లాఫ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీకి పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించారు. అలాగే ఈ మూవీలో కార్తి సరసన మాళవిక మోహనన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. అలాగే ఈ మూవీలో కోలీవుడ్ ప్రముఖ నటుడు, దర్శకుడు ఎస్ జే సూర్య విలన్ పాత్రలో కనిపిం చారు. సర్దార్ 2 మూవీ స్టోరీ విషయానికి వస్తే ఈ మూవీలో కార్తి ఓ స్పై పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఈ మూవీలో తండ్రీకొడుకులుగా కార్తి డ్యూయల్ రోల్ చేశారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ సర్దార్ గా, ఇన్ స్పెక్టర్ విజయ్ ప్రకాష్ గా అలరించారు. ఇక ఈ మూవీని ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్లపై ఎస్ లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సంయుక్తంగా నిర్మించారు. అలాగే సామ్ సీఎస్ సంగీతం అందించారు. ఇక సర్దార్ 2 సినిమాను తెలుగులో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.

థియేటర్లను షేక్ చేయబోతున్న రా అండ్ రస్టిక్ విలేజ్ డ్రామా

అరుదైన కథాంశంతో 'మయూఖ'

తెలుగు తెరపై ఎప్పుడూ వచ్చే రొటీన్ సినిమాలకు భిన్నంగా, పూర్తిగా నేటివిటీతో కూడిన రా అండ్ రస్టిక్ కథాంశంతో వస్తోన్న చిత్రం 'అనకాపల్లి'. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. త్రినాథరావు నక్కిన అందించిన బలమైన కథ, స్క్రీన్ ప్లే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ఠ, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.నిర్మాత లగడపాటి శ్రీధర్ , సినిమా ప్యాషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ చిత్రంతో విక్రమ్ పెద్ద హీరో అవుతాడు. 'అనకాపల్లి' సౌండ్ రెండు రాష్ట్రాల్లో గట్టిగా వినిపించాలి అని సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి. వినాయక్ ఆకాంక్షించారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ.. అనకాపల్లితో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, అక్కడే తాను చదువుకున్నానని తెలిపారు. త్రినాథ్ రావు నక్కిన ఈ చిత్రంతో ఓ మంచి ప్రయోగం చేశారని, ఈ సినిమాతో ఆయన నటుడిగానూ మరింత బిజీ అవుతారని అభినందించారు. త్రినాథరావు నక్కిన కథా ఆలోచన విధానాన్ని దర్శకుడు సాయి రాజేష్, ఆర్వీ పట్నాయక్‌లు ప్రశంసించారు. విక్రమ్ చాలా కష్టపడి అద్భుతమైన పాత్ర చేశాడని, విలన్‌గా తారక్ పొన్నప్ప నటన ప్రేక్షకులను భయపెట్టేలా ఉందని కొనియాడారు. ఇంద్రజ, సంధ్యా వశిష్ఠల నటన సినిమాకు ప్రధాన బలమని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా మన గడ్డ మీద పుట్టిన రూటెడ్ కథలు ఎప్పుడూ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తాయి. ఈ సినిమా పూర్తిగా అనకాపల్లి ప్రాంతంలోనే షూట్ చేయడం వల్ల అక్కడి సహజత్వం తెరపై అద్భుతంగా పండింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన విక్రమ్ సహిదేవ్ ఈ చిత్రంలో ఎంతో మెచ్యూర్డ్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే, భయపెట్టే ప్రతినాయకుడిగా తారక్ పొన్నప్ప నటన థియేటర్లలో గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయం. ఇదొక కేవలం ప్రేమకథ మాత్రమే కాదు.. స్నేహం, కుటుంబ బంధాలు, వాటి మధ్య వచ్చే సంఘర్షణలతో కూడిన ఒక పూర్తి ప్యాకేజ్. పాటలు, మాటలు, ఫైట్స్ అన్నీ ఒకదాన్ని మించి మరొకటి ఉంటాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేపథ్య సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లనుంది.





పాయల్ చంగప్ప ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'మయూఖ'. శ్రీతేజ్ ఎస్‌కే దర్శకత్వంలో శశిధర్ నల్ల నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 9న విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. 'మయూఖ' లాంటి సినిమాలు తెలుగులో అరుదుగా వస్తాయని, హాలీవుడ్, కొరియన్ సినిమాల స్థాయిలో సీజీ వర్క్ ఉంటుందని, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇదని డైరెక్టర్ శ్రీతేజ్ ఎస్‌కే తెలిపారు.ఈ సినిమా తర్వాత హీరోయిన్ పాయల్ చంగప్పను అంతా 'మయూఖ' అనే పిలుస్తారని నిర్మాత శశిధర్ అన్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల పాయల్ చంగప్ప ఆనందం వెలిబుచ్చారు. ఇంకా ఇతర పాత్రధారులు, మాస్టర్ షణ్ముఖ్ చరణ్, బేబీ మది నస్రీన్, నానీ కర్రీ, దేవ్‌డి, రఘు వాసిరెడ్డి, అభిలాష్ అద్ద కూడా మాట్లాడారు.